RNI No. APTEL/2012/53127

TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక | The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,

సంపుటి: 16 | సంచిక: 25 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్, కరీంనగర్ | బుధవారం 29-4-2026 | పేజీలు: 8 | వెల: రూ. 2.00

తెలంగాణ వాణి
TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
The Voice of Telangana

విలేకరులు కావలెను

తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

9182328292

## పోలింగ్‌కు ముందు నాటుబాంబులు లభ్యం

### - ఎన్ఐఏకు ఎన్నికల సంఘం కీలక సూచన




న్యూఢిల్లీ పశ్చిమ బెంగాల్‌లో రెండో దశలో జరగనున్న సమస్యాత్మక పోలింగ్ పోలింగ్ బూత్?లకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం ఈడీకి కీలక సూచన చేసింది. పోలింగ్‌కు కొన్ని రోజుల ముందు రాష్ట్రంలో నాటు బాంబులు లభించడం, స్వల్ప పేలుడు ఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం అప్రమత్తమైంది. రెండో దశ పోలింగ్ కోసం ఈసీ అన్ని ఏర్పాట్లు చేసింది. సమస్యాత్మక ప్రాంతాల్లో భారీగా భద్రతను మోహరించింది. కార్యకర్తలను లక్ష్యంగా చేసుకోవడం, ఓటింగ్‌కు అంతరాయం కలిగించేందుకు దుండగులు బాంబులను ఉపయోగించే ప్రమాదం ఉందని ఈ పరిస్థితుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు సూచించింది.

2లో..

## ప్రపంచస్థాయి నగరంగా "ఫ్యూచర్ సిటీ"

- ఫ్యూచర్ సిటీలో సీపీ భవనానికి సీఎం రేవంత్ శంకుస్థాపన
- రైతులు భూములిచ్చి సహకరించాలని విజ్ఞప్తి
- ప్రతిపక్షాల మాటలు పట్టించుకోనని వ్యాఖ్య



హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తును మార్చేలా ఇబ్రహీంపట్నం ప్రాంతంలో భారత్ ఫ్యూచర్ సిటీ ని అద్భుత నగరంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ కార్యాలయ శంకుస్థాపన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నగరం కేవలం భవనాల సముదాయం కాదని, భవిష్యత్ తరాలకు తాము అందించే గొప్ప కానుక అని అభివర్ణించారు. ఏ నగరాలనైతే మనం ఆదర్శంగా తీసుకుంటున్నామో, ఆ న్యూయార్క్, టోక్యో వంటి ప్రపంచస్థాయి నగరాలతోనే పోటీ పడేలా ఈ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయని సీఎం వెల్లడించారు. శంషాబాద్ నుండి ముంబై, బెంగళూరు, అమరావతి నగరాలకు బులెట్ రైలు కనెక్టివిటీ రాబోతోందని, ఇది ఈ ప్రాంత అభివృద్ధిని పరుగులు పెట్టిస్తుందని తెలిపారు. బిల్‌గేట్స్ అయినా, ట్రంప్ అయినా, ఎలాన్ మస్క్ అయినా ఈ నగరంలో పెట్టుబడులు పెట్టకపోతే ఏదో కోల్పోయామనే భావన కలిగేలా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేసే బాధ్యత మా ప్రభుత్వానిది అని ఆయన పేర్కొన్నారు. పెట్టుబడిదారులకు స్వర్గధామంగా ఈ నగరాన్ని తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని వివరించారు. విపక్షాల విమర్శలపై రేవంత్ రెడ్డి తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. ఫ్యూచర్ లేని వాడు ఫ్యూచర్ సిటీ కడుతున్నాడు అని కొందరు ఏడుస్తున్నారని, వారి ఏడుపే తనకు సంగీతంలా వినిపిస్తుందని ఎద్దేవా చేశారు. తన ఎదుగుదలకు ఆ విమర్శలే ఊతమిస్తాయని, అభివృద్ధి దిశగా తన పంథాను ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చుకోబోనని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ కుతంత్రాలకు తావులేకుండా కేవలం ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతామని తేల్చి చెప్పారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణం అనేది ఒక సవాలుతో కూడుకున్న పని అని, అందరూ కలిసి పనిచేస్తేనే ఇది సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ప్రణాళికాబద్ధంగా నగరాన్ని నిర్మించే క్రమంలో చిన్న చిన్న తప్పులు దొర్లినా, అవి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా చేసినవి కావని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అనుకోకుండా ఏదైనా పొరపాటు జరిగినా సరిదిద్దడానికి నేను సిద్ధంగా ఉన్నాను, మీరు నమ్మకం పెట్టుకుని ముందుకు నడవండి అని ఆయన ప్రజలకు, అధికారులకు హామీ ఇచ్చారు. ఈ ఫ్యూచర్ సిటీ కేవలం ఐటీ లేదా పరిశ్రమలకే పరిమితం కాకుండా, హెల్త్ సిటీ, స్పోర్ట్స్ సిటీ, నైపుణ్య విశ్వవిద్యాలయాల మేళవింపుగా ఉండబోతోంది. భవిష్యత్తులో ఈ ప్రాంతం అంతర్జాతీయ వేదికపై తెలంగాణ ఖ్యాతిని చాటుతుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంకల్పం గొప్పగా ఉన్నందున,

2లో..

## సిక్కింలో మోదీ 'ఫుట్‌బాల్' సందడి

### - రూ. 4 వేల కోట్లతో అభివృద్ధి ప్రాజెక్టుల జాతర!



గ్యాంగ్ టాక్ ప్రధాని మోదీ ఒక్కసారిగా ఫుట్ బాల్ ప్లేయర్ అయిపోయారు. యువతతో కలిసి వరుస గోల్స్ చేసి సందడి చేసారు. వరుసగా ఎన్నికల ప్రచారంలో బిజీ బిజీగా గడిపిన ప్రధాని కొత్త లుక్ లో దర్శనం ఇచ్చారు. బెంగాల్ లో చివరి రోజు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని మంగళవారం సిక్కిం పర్యటన కు గ్యాంగ్ టక్ చేరుకున్నారు. అక్కడ సరదాగా ప్రధాని ఫుట్ బాల్ ఆడిన ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. నిత్యం సమీక్షలు, సమావేశాలు రాజకీయాలతో బిజీగా ఉండే ప్రధాని మోదీ కొత్త లుక్ లో సిక్కిం లో కనిపించారు. స్పోర్ట్స్ జర్సీలో యువతతో కలిసి ఫుట్ బాల్ ఆడారు. సరదాగా గడిపారు. వారితో కలిసి పోటీ పడి గోల్స్ చేసారు. గ్యాంగ్‌టక్‌లో స్థానిక యువతీ, యువకులు ఫుట్‌బాల్ ఆడుతుండగా అక్కడకు వెళ్లిన మోదీ వారితో కాసేపు మాట్లాడారు. తాను సైతం ఫుట్‌బాల్ ఆడతానని వారితో చెప్పారు. కాసేపట్లోనే స్పోర్ట్స్ జెర్సీ ధరించి వచ్చి ఆటగాళ్లతో సరదాగా ఫుట్‌బాల్ ఆడారు. గోల్స్ సైతం కొట్టారు. ఇందుకు సంబంధించిన చిత్రాలను ఎక్స్ మాధ్యమంలో ప్రధాని పంచుకున్నారు. ఇప్పుడు ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. బెంగాల్ లో రెండో విడత పోలింగ్ కు సంబంధించిన ప్రచారం సోమవారంతో పూర్తయింది. చివరి రోజున ప్రచారంలో

2లో..

## తెలంగాణకు కొత్త పోలీస్ బాస్

### - నూతన డీజీపీ సీవీ ఆనంద్ నియామకం



**హైదరాబాద్** తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా సీవీ ఆనంద్ నియామకం అయ్యారు. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం డీజీపీగా ఉన్న శివధర్ రెడ్డి ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్నారు. 1991 బ్యాచ్ కు చెందిన సీవీ ఆనంద్ హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పదవి నుంచి బదిలీ అయ్యారు. ఇక పోలీసు శాఖలో వివిధ కీలక పదవుల్లో పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. అటు పోలీస్ అధికారిగా మాత్రమే కాకుండా.. మాజీ క్రికెటర్ గానూ సీవీ ఆనంద్ కు ప్రత్యేక గుర్తింపు ఉంది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ గా ఆయన రెండు సార్లు పనిచేశారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ గా కూడా తన సేవలను అందించారు. ఆ సమయంలో సినిమా పైరసీ ముఠాను పట్టుకున్న విషయం తెలిసిందే. ఇక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం ఆరుగురు డీజీపీలుగా పనిచేశారు. వారిలో కేవలం ఇద్దరు మాత్రమే పూర్తికాలపు డీజీపీలుగా సేవలందించారు. తెలంగాణ తొలి డీజీపీగా అనురాగ్ శర్మ పూర్తికాలం పనిచేయగా ఆ తర్వాత మహేందర్ రెడ్డి కూడా పూర్తికాలం పాటు డీజీపీగా సేవలందించారు. ఇప్పుడు సీవీ ఆనంద్ తెలంగాణకు మూడో పూర్తి కాలపు డీజీపీ కానున్నారు. ఇక సీవీ ఆనంద్ 1968లో రంగారెడ్డి జిల్లాలో జన్మించారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ఆయన విద్యాభ్యాసం పూర్తిచేశారు. ఆ తర్వాత ఉస్మానియా యూనివర్సిటీ, నిజాం కాలేజీల్లో ఉన్నత విద్యను అభ్యసించారు. ఎకాడమిక్స్ తో పాటు క్రికెటర్ గానూ సీవీ ఆనంద్ కు మంచి గుర్తింపు ఉంది. ఆయన క్రికెటర్ గా అండర్-19, అండర్-22 స్థాయిల్లో హైదరాబాద్ జట్టు తరఫున ఆడారు. అలా అండర్-19 జాతీయ జట్టులో చోటు దక్కించుకున్నారు. ఆ తర్వాత సివిల్స్ లక్ష్యంగా ప్రిపరేషన్ మొదలు పెట్టి 1990 లో 147 వ ర్యాంకు సాధించారు సీవీ ఆనంద్.

2లో..

## హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ సీజ్

### - సికింద్రాబాద్ స్టేషన్‌లో 11.4 కిలోలు - శంషాబాద్ ఎయిర్‌పోర్టులో 6.15 కిలోలు



హైదరాబాద్ విశ్వ నగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ మహా నగరంలో డ్రగ్స్ భూతం రోజురోజుకూ పెరిగిపోతుండటం తీవ్ర భయాందోళనలకు గురవుతోంది. స్కూళ్లు, కాలేజీలతోపాటు ఎక్కడపడితే అక్కడే విచ్చలవిడిగా డ్రగ్స్ విక్రయాలు, వినియోగాలు జరుగుతుండటంతో ప్రభుత్వానికి, అధికారులకు పెను సవాల్‌గా మారుతోంది. ఈ నేపథ్యంలోనే డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతామని ఇప్పటికే ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం మత్తు పదార్థాల కట్టడి కోసం తెలంగాణ ఈగల్ టీమ్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడుతుండగా భారీగా మత్తు పదార్థాలు పట్టుబడుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా హైదరాబాద్‌లో భారీ ఎత్తున డ్రగ్స్ దొరకడం తీవ్ర కలకలం రేపుతోంది. రద్దీగా ఉండే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో మంగళవారం రోజున డీఆర్ఐ అధికారులు భారీగా డ్రగ్స్‌ను పట్టుకున్నారు. ఏకంగా 11.4 కిలోల క్రిస్టల్‌మెత్ అనే మత్తు పదార్థాన్ని తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న ఈ డ్రగ్స్ విలువ మార్కెట్‌లో రూ.11.4 కోట్లు ఉంటుందని డీఆర్ఐ అధికారులు అంచనా వేశారు. డీఆర్ఐ అధికారులు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో తనిఖీలు చేపట్టగా అనుమానాస్పదంగా ట్రాలీ బ్యాగులతో వెళ్తున్న ఇద్దరు మహిళలను అడ్డగించారు. అనంతరం వారి బ్యాగుల్లో తనిఖీలు చేయగా అందులో భారీగా డ్రగ్స్ దొరికాయి. దీంతో ఆ ఇద్దరు మహిళలను అరెస్ట్ చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ డ్రగ్స్ సరఫరా నెట్‌వర్క్ వెనుక ఉన్న వారి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. మరో ఘటనలో శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులోనూ పెద్ద ఎత్తున మత్తు పదార్థాలు దొరికాయి. బ్యాంకాక్ నుంచి ఎయిర్ ఆసియా విమానంలో వచ్చిన ఒక ప్రయాణికుడి వద్ద ఏకంగా 6.15 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని డీఆర్ఐ అధికారులు గుర్తించి సీజ్ చేశారు. ఈ డ్రగ్స్ విలువ సుమారు రూ.2.15 కోట్లుగా ఉంటుందని అంచనా వేశారు.

2లో..

## ఒకసారి చేతులు కలిపితే పూర్తి బాధ్యత మాదే

### - విశాఖలో గూగుల్ ఆధ్వర్యంలో భారత్ ఏఐ శక్తి కాంక్లేవ్




విశాఖపట్నం విశాఖపట్నం కేంద్రంగా భారతదేశ డిజిటల్ ప్రగతిలో ఒక సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టామని, ఇది కేవలం గూగుల్ ఏఐ డేటా సెంటర్ ప్రారంభం మాత్రమే కాదని, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు కీలకమైన మలుపు అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. గూగుల్ ఆధ్వర్యంలో విశాఖ నోవాటెల్ హోటల్‌లో మంగళవారం జరిగిన 'భారత్ ఏఐ శక్తి కాంక్లేవ్'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా, విశాఖ అభివృద్ధిపై ప్రజా ప్రభుత్వ దార్శనికతను, లక్ష్యాలను ఆయన స్పష్టంగా వివరించారు. పెట్టుబడుల విషయంలో ఎంవోయూలపై కాకుండా, షేక్ హ్యాండ్‌లపై నమ్మకం ఉంచుతామని, ఒకసారి చేతులు కలిపితే ఆ ప్రాజెక్టును తమదిగా భావించి పూర్తి బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నామని, పారిశ్రామికవేత్తలు పెద్దఎత్తున

2లో..



## గులాబీ దళం రీలోడెడ్

### - కేసీఆర్ ప్రక్షాళన పర్వం

**హైదరాబాద్** తెలంగాణ రాజకీయాల్లో మరోసారి విద్యార్థి శంఖారావం వినిపించాలని గులాబీ అధినేత కేసీఆర్ భావిస్తున్నారు. ఉద్యమ కాలంలో కేసీఆర్ పిలుపుతో ఉస్మానియా, కాకతీయ విశ్వవిద్యాలయాలు ఎలాగైతే కదిలాయో అదే తరహా ఇంటెన్సిటీని ప్రస్తుత రాజకీయ పోరాటాల్లోకి తీసుకురావడమే లక్ష్యంగా బీఆర్ఎస్ అడుగులు వేస్తోంది. తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్ ప్రత్యక్షంగా రంగంలోకి రాకముందే విద్యార్థి లోకం రహదారులపైకి వచ్చింది. విద్యార్థుల పోరాటమే ఆనాడు రాజకీయ పార్టీలను ఉక్కిరిబిక్కిరి చేసింది. ఇప్పుడు అదే వ్యూహాన్ని కేసీఆర్ మళ్ళీ నమ్ముకున్నారు. ప్రతి కాలేజీలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగ కమిటీలను బలోపేతం చేయాలని, యువతను ఫుల్ టైమ్ పొలిటికల్ వారియర్స్ 'గా మార్చాలని ఆయన ఆదేశించడం వెనుక ఒక బలమైన కారణం ఉంది. అధికారంలో ఉన్నప్పుడు పార్టీ యంత్రాంగం కొంత స్తబ్దుగా మారినా, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వంపై రాజీలేని పోరాటం చేయాలంటే విద్యార్థుల తెగువ అవసరమని ఆయన గుర్తించారు. అయితే, ఉద్యమ కాలం నాటి

2లో..

## ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు మరింత ఆలస్యం

### - జులై చివరి వరకు లేనట్లేనా.?




హైదరాబాద్ తెలంగాణలో గత కొంతకాలంగా వాయిదా పడుతూ వస్తున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. జులై నెల చివరి వరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ లేనట్లేనా అనే సందేహాలు కలుగుతున్నాయి. దీంతో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్న ఆశావహ అభ్యర్థులంతా మరికొంత కాలం వేచి చూడాల్సిన పరిస్థితి తప్పదనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం రెండు నెలల పాటు జనగణన ప్రక్రియ నిర్వహించడంతోపాటు ఉద్యోగుల బదిలీలు కూడా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు తమ విధుల్లో బిజీగా ఉండనున్నారు. దీంతో ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని తెలుస్తోంది.ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న పాలనాపరమైన ప్రక్రియలతోపాటు.. విద్యా సంవత్సరం మారనున్న నేపథ్యంలో జులై నెల చివరి వరకు స్థానిక ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని అర్థం అవుతోంది. మే, జూన్ నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తెలంగాణలో జనగణన ప్రక్రియను చేపట్టనుండగా ఈ ప్రక్రియలోనే మొత్తం అధికార యంత్రాంగం నిమగ్నం కానుంది. మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు తెలంగాణలో ఇంటింటి సర్వే నిర్వహించనుండటంతో జనగణన విధుల్లోనే అధికారులందరూ ఉండనున్నారు. మరోవైపు ఇప్పటికే మే 1వ తేదీ నుంచి

2లో..

# తెలంగాణ వాణి కథనానికి స్పందన

- బిహెచ్ఇఎల్ మాక్ సొసైటీలో చెట్ల నరికివేతపై కఠిన చర్యలు
- అనుమతి లేకుండా 20 చెట్లు తొలగింపుపై ఆగ్రహం
- సొసైటీ అధ్యక్షుడికి తహశీల్దార్ నోటీసు


తెలంగాణ వాణి

పార్క్‌లో చెట్లు తొలగింపు..

జీహెచ్ఎంసీ నిర్లక్ష్యమా?

- బీహెచ్ఈఎల్ మాక్ సొసైటీలో ఘటనపై అధికారులపై విమర్శలు
- వృక్షాల తొలగింపుతో పార్క్ రూపురేఖలు మార్పు
- రోజులు గడిచినా జీహెచ్ఎంసీ నుంచి స్పందన లేదు
- అనుమతులు లేకుండానే చర్యలపై ఆరోపణలు
- చెట్ల ఆనవాళ్లు కనిపించక మరిన్ని సందేహాలు

పటాన్ చెరు, ఏప్రిల్ 27, (తెలంగాణ వాణి రిపోర్టర్):భారతి నగర్ డివిజన్ పరిధిలోని బీహెచ్ఈఎల్ మాక్ సొసైటీ పార్క్‌లో జరిగిన వృక్షాల తొలగింపు ఘటనపై జీహెచ్ఎంసీ అధికారుల పనితీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఏండ్లుగా పెరిగిన చెట్లను ఒక్కసారిగా తొలగించడంతో పార్క్‌లోని పచ్చదనం దెబ్బతింది.

...కనిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా తొలగించిన చెట్ల ఆనవాళ్లు కూడా అక్కడ కనిపించకపోవడం మరో వివాదాస్పద అంశంగా మారింది. వాటిని ఎక్కడికి తరలించారు? ఎవరి ఆధీనంలోకి వెళ్లాయి? అన్న...


పటాన్ చెరు ఏప్రిల్ 28 (తెలంగాణ వాణి రిపోర్టర్) సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం మండలంలోని బిహెచ్ఇఎల్ మాక్ (భేల్ మాక్ ) సొసైటీ పార్కులో చెట్ల అక్రమ నరికివేతపై రెవెన్యూ అధికారులు కఠినంగా స్పందించారు. అనుమతి లేకుండా సుమారు 20 చెట్లను తొలగించి నందుకు సొసైటీ అధ్యక్షుడికి తహశీల్దార్ షోకాజ్ నోటీసు జారీ చేశారు. భారతీ నగర్ డివిజన్ పరిధిలో ఈ ఘటనపై మంగళ వారం తెలంగాణ వాణి దినపత్రికలో వచ్చిన కథనంతో అధికారులు అప్రమత్తమయ్యారు. తహశీల్దార్ ఆదేశాల మేరకు గ్రామ పాలనాధికారి క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టారు. విచారణలో ఎటువంటి ముందస్తు అనుమతి (ఎన్ఓసి) లేకుండానే చెట్లను నరికి వేసినట్లు తేలింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెట్ల తొలగింపుకు సంబంధిత శాఖల అనుమతి తప్పనిసరి అయినప్పటికీ, వాటిని విస్మరించినట్లు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో వాల్టా (వాల్టా) చట్టం--2002 కింద చర్యలు ఎందుకు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు. మే 5, 2026 లోపు సంబంధిత పత్రాలతో హాజరుకావాలని ఆదేశించారు. నిర్దిష్ట గడువు లోగా సమాధానం ఇవ్వకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పర్యావరణానికి హాని కలిగించే చర్యలను ప్రభుత్వం సహించదని అధికారులు స్పష్టం చేశారు.

# నీట్ పరీక్షను ప్రశాంతంగా నిర్వహించాలి

## - అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



**జయశంకర్ భూపాలపల్లి** జాతీయ స్థాయిలో ఎంతో ప్రాధాన్యత కలిగిన నీట్ పరీక్షను జిల్లాలో ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. నీట్ పరీక్ష నిర్వహణపై ఐడిఓసి కార్యాలయంలో పోలీస్, విద్యా, రవాణా, వైద్య, అగ్నిమాపక శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మే 3వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలల్లో రెండు కేంద్రాల్లో పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 374 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నారని డిగ్రీ కళాశాలలో 240 మంది, జూనియర్ కళాశాలలో 134 మంది హాజరుకానున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి జిల్లా స్థాయి సమన్వయ కమిటీ ఏర్పాటు చేయబడినదని, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.పరీక్ష సజావుగా నిర్వహించేందుకు అధికారులకు కేటాయించిన విధులపై దిశానిర్దేశం చేశారు. పోలీస్ శాఖ ద్వారా పరీక్ష కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు చేయాలని 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. ప్రశ్న, జవాబు పత్రాలను క్లోస్డ్ వాహనంలో పోలీస్ భద్రత మధ్య తరలించాలని సూచించారు. వైద్య శాఖ ద్వారా ప్రతి కేంద్రంలో ప్రథమ చికిత్స, అంబులెన్స్ సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. అగ్నిమాపక శాఖ ద్వారా అత్యవసర పరిస్థితులలో సేవలు అందించేందుకు అగ్నిమాపక వాహనాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు.పరీక్షల రోజున అభ్యర్థులకు రాకపోకల సౌకర్యార్థం టీఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని తెలిపారు. అలాగే విద్యుత్ శాఖ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని తెలిపారు. మున్సిపల్ శాఖ ద్వారా తాగునీరు, పారిశుద్ధ్య ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అభ్యర్థులు రెండు పాస్ ఫోటోలు వెంట తెచ్చుకోవాలని తెలిపారు.పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు పరీక్ష రోజున మూసివేయాలని తెలిపారు.అభ్యర్థులను పరీక్షా కేంద్రాలకు ఉదయం 11 గంటల నుండి అనుమతి ఇస్తారని ముందుగా చేరుకుని, నిబంధనలు పాటించాలని సూచించారు.జిల్లాలో నీట్ 2026 పరీక్షలను ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఎస్పీ సంపత్ రావు, రవాణా అధికారి సంధాని, డీఈఓ రాజేందర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, నోడల్ అధికారి డా రమణా రావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసులు,వైద్య, అగ్నిమాపక తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అప్పుడు సైబరాబాద్.. ఇప్పుడు గూగుల్ రాకతో విశాఖ

**విశాఖపట్టణం,** ప్రపంచమంతా గూగుల్‌లో సెర్చ్ చేస్తుంటే.. గూగుల్ మాత్రం ఏపీని ఎంచుకుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ చరిత్రలో కొత్త టెక్ శకానికి శ్రీకారం చుట్టిన రోజు ఇది. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో టెక్నాలజీ రంగంలో ఏపీ తలెత్తుకుని నిలుస్తుందన్నారు.. ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఇదేనని.. దేశానికి ఏఐ డేటా గేట్ వేగా ఏపీ నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో భారత చరిత్రలో 2026 ఏప్రిల్ 28వ తేదీ శాశ్వతంగా నిలిచిపోతుంది. విశాఖపట్నంలో గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన ప్రసంగిస్తూ, ఈ ప్రాజెక్టు కేవలం విశాఖకే కాకుండా మొత్తం రాష్ట్రానికే ఒక గేమ్ ఛేంజర్ అని పేర్కొన్నారు. 1997లో తాను హైటెక్ సిటీని ప్రారంభించి సైబరాబాద్ నగరాన్ని నిర్మించానని, ఇప్పుడు గూగుల్ రాకతో ఏపీ టెక్నాలజీ ప్రపంచంలో సగర్వంగా తలెత్తుకుని నిలబడుతుందని ధీమా వ్యక్తం చేశారు. సెర్చ్ ఇంజిన్‌గా మొదలైన గూగుల్, ఇప్పుడు భారత్ గ్రోత్ ఇంజిన్‌గా మారబోతోందని, ఒక గిగావాట్ సామర్థ్యంతో పనిచేసే ఈ డేటా సెంటర్ ద్వారా ఆంధ్రప్రదేశ్ అంతర్జాతీయ డేటా గేట్‌వేగా నిలుస్తుందని స్పష్టం చేశారు.ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు వెనుక మంత్రి నారా లోకేష్ కృషిని సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా కొనియాడారు. లోకేష్ అమెరికాలోని గూగుల్ క్యాంపస్‌కు వెళ్లి వారిని ఏపీకి ఆహ్వానించారని, ఏ పని అప్పగించినా పట్టుదలతో పూర్తి చేస్తారని ప్రశంసించారు. అదానీ, ఎయిర్‌టెల్ వంటి దిగ్గజ సంస్థలతో కలిసి గూగుల్ ఇక్కడ పెట్టుబడులు పెట్టడం శుభపరిణామమని, ఏపీ ప్రభుత్వం అనుసరిస్తున్న 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' వల్లే ఇది సాధ్యమైందని అన్నారు. 2028 సెప్టెంబర్ నాటికి ఈ డేటా సెంటర్ పూర్తి కావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అవసరమైతే రెండు, మూడు నెలలు ముందుగానే పూర్తి చేసేందుకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కేవలం ఎంఓయూలకే పరిమితం కాకుండా, పనుల ప్రారంభంలోనూ ఏపీ ముందుంటుందని నిరూపించామన్నారు.రాష్ట్ర మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కూడా చంద్రబాబు పలు కీలక ప్రకటనలు చేశారు.

జూలై నాటికి భోగాపురం ఎయిర్‌పోర్టును జాతికి అంకితం చేస్తామన్నారు. కేంద్ర మంత్రులతో చర్చించిన మేరకు రాబోయే ఏడెనిమిదేళ్లలో అమరావతి, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు నగరాలను కలుపుతూ బుల్లెట్ ట్రైన్లు వస్తాయని, అలాగే జూన్ 1న దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రారంభమవుతుందని తెలిపారు. మిగిలిన నగరాలతో పోలిస్తే ఏపీలో వ్యాపార నిర్వహణ ఖర్చు చాలా తక్కువగా ఉంటుందని, పెట్టుబడిదారులు ఏపీని తమ గమ్యస్థానంగా మార్చుకోవాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.ఉత్తరాంధ్ర దశ మార్చిన గూగుల్.. దేశంలోనే ఏపీ నెంబర్ వన్‌విశాఖపట్నంలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ శంకుస్థాపన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధిపై కీలక ప్రకటనలు చేశారు. జూన్ 1వ తేదీ నుంచి సౌత్ కోస్టల్ రైల్వే జోన్‌కు అధికారిక నోటిఫికేషన్ ఇస్తున్నందుకు కేంద్ర రైల్వే మంత్రికి ధన్యవాదాలు తెలిపిన ఆయన, ఈస్ట్ వెస్ట్ కారిడార్ అనుసంధానంతో ఈ ప్రాంతం లాజిస్టిక్స్ హబ్‌గా మారుతుందని పేర్కొన్నారు. దేశంలోకి వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే రావడం విశేషమని, కేవలం ఒప్పందాలకే కాకుండా ప్రాజెక్టుల గ్రౌండింగ్‌లోనూ ఏపీ దేశంలోనే నంబర్ వన్‌గా నిలిచిందని సీఎం స్పష్టం చేశారు.**మరో రంగారెడ్డి జిల్లాగా అనకాపల్లి జిల్లా..** ఉత్తరాంధ్ర భవిష్యత్తుపై ధీమా వ్యక్తం చేస్తూ, గతంలో వలసలకు నిలయమైన ఈ ప్రాంతం ఇకపై ఉద్యోగాలకు చిరునామాగా మారుతుందని, 'ట్యాలెంట్ మైగ్రేషన్'కు కాలం చెల్లిందని చంద్రబాబు అన్నారు. జూలైలో ప్రధాని మోదీ చేతుల మీదుగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించబోతున్నామని, 2027 నాటికి పోలవరాన్ని పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ప్రకటించారు. 90 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఒప్పందాలు, ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ విస్తరణతో అనకాపల్లి జిల్లా మరో రంగారెడ్డి జిల్లాగా అభివృద్ధికి కేంద్రబిందువు అవుతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

## వడదెబ్బ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**మద్దికేర:** వడదెబ్బ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ శ్రీలక్ష్మి,డాక్టర్ రాగిణి మరియు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అక్బర్ బాషా పేర్కొన్నారు.మంగళవారం అగ్రహారం గ్రామంలో వడదెబ్బ పట్ల కరపత్రాలు ఓ. ఆర్.ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తూ అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు మాట్లాడుతూ వేసవికాలం ప్రారంభమైనందున ఎండలు క్రమేపి పెరుగుతున్నాయని, ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, మధ్యాహ్న సమయంలో వీలైనంత వరకు ఇళ్లకే పరిమితం కావడం శ్రేయస్కరమని ఎక్కువగా నీరు తాగాలని,వదులైన కాటన్ దుస్తులు ధరించాలని,గొడుగు చెప్పులు వాడాలని సూచించారు.డిహైడ్రేషన్ గురైనప్పుడు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్ ఒక లీటర్ నీటిలో కలిపి తాగాలని, అత్యవసరమైనప్పుడు స్థానికంగా ఉన్న వెల్నెస్ సెంటర్ లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు విజయకుమార్,శివ లలిత,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు మరింత ఆలస్యం




31వ తేదీ వరకు రాష్ట్రంలో ఉద్యోగుల బదిలీలపై ఉన్న నిషేధాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎత్తివేసింది. ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగుల బదిలీల ప్రక్రియ మొత్తం మే నెల అంతా కొనసాగనుంది. ఆ తర్వాత మళ్లీ జూన్ 1వ తేదీ నుంచి ఉద్యోగుల బదిలీలపై నిషేధం అమల్లోకి రానుంది. అయితే ఆ లోపు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ అసాధ్యమని స్పష్టం అవుతోంది. అదే సమయంలో జూన్ నెలలో రాష్ట్రంలో స్కూళ్లు తిరిగి ప్రారంభం కానున్నాయి. అడ్మిషన్ల పెంపు, స్కూళ్లను మరింత బాగు చేయడం వంటి కార్యక్రమాలపై రాష్ట్ర విద్యా శాఖ ప్రత్యేక దృష్టి పెట్టనుంది. ఇక ఉపాధ్యాయులు కూడా అడ్మిషన్ పనుల్లో బిజీగా ఉండటం వల్ల స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిబ్బంది కొరత ఏర్పడే అవకాశాలు ఉన్నాయి.మరోవైపు ఇప్పటికే ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలు నిర్వహించింది. ఈ ఎన్నికలు పూర్తి అయిన వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తారనే ప్రచారం జరిగింది. దీంతో ఆశావహుల్లో ఉత్సాహం పెరిగింది. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు కులగణన లేదా తాజా జనగణన లెక్కలను ప్రామాణికంగా తీసుకోవాలని యోచిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఈ జనగణన ప్రక్రియ ముగియకుండా ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వాలా వద్దా అని రాష్ట్ర ప్రభుత్వం అయోమయంలో పడింది.ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్న వివరాల ప్రకారం జూలై నెల చివరి నాటికి రాష్ట్రంలో జనగణన సర్వేతో పాటు ఉద్యోగుల ట్రాన్స్‌ఫర్ల ప్రక్రియ కూడా ఒక కొలిక్కి వచ్చే అవకాశాలు ఉన్నాయి. దీంతో ఆ తర్వాత ఆగస్ట్ లేదా సెప్టెంబర్ నెలల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకునేలా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే అప్పటి వరకు స్పెషల్ ఆఫీసర్ల పాలనలోనే మండల పరిషత్, జిల్లా పరిషత్‌లు కొనసాగనున్నాయి.

## పోలింగ్‌కు ముందు

# నాటుబాంబులు లభ్యం

రాష్ట్రంలో పోలింగ్ రోజున, పోలింగ్ తర్వాత ఎటువంటి హింసాత్మక ఘటనలు చోటుచేసుకోకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఈసీ తెలిపింది. దక్షిణ పరగణాలు జిల్లాలోని భాంగర్ ప్రాంతంలో ఇటీవల ఒక ఇంట్లో నాటు బాంబులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేంద్ర హోంశాఖ ఆదేశాల మేరకు ఎన్ఐఏ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టింది. బెంగాల్‌లోని 294 అసెంబ్లీ స్థానాలకు గాను 152 చోట్ల తొలి దశలో ఈ నెల 23న పోలింగ్ పూర్తయింది. మిగతా 142 స్థానాల్లో నేడు పోలింగ్ జరగనుంది.

## ప్రపంచస్థాయి నగరంగా "ఫ్యూచర్ సిటీ"

ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఈ స్వప్నాన్ని సాకారం చేసి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ భూసేకరణ విషయంలో రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. వారు గర్వంగా, ఆనందంగా పరిహారం తీసుకునేలా చర్యలు చేపడతాము.. భూసేకరణ ప్రక్రియలో రైతుల మనసుల్లో ఎలాంటి అభద్రతా భావం తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి కోసం తమ సొంత భూములను త్యాగం చేసే రైతులను అధికారులు గౌరవించాలని ముఖ్యంగా పేద రైతుల విషయంలో మానవత్వంతో వ్యవహరించాలని ఆయన ఆదేశిచారు. రైతులు మరోచోట మెరుగైన భూమిని కొనుగోలు చేసేలా పారదర్శకమైన ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు.

## సిక్కింలో మోదీ 'ఫుట్‌బాల్' సందడి

పాల్గొన్న ప్రధాని గెలుపు పైన ధీమా వ్యక్తం చేసారు.ఇక, వరుసగా అయిదు రాష్ట్రాల ఎన్నికల ప్రచారం పూర్తి కావటంతో ఇక రెగ్యులర్ పాలనా వ్యవహా రాల పైన ప్రధాని ఫోకస్ చేసారు. అందులో భాగంగా ఈ రోజు సిక్కిం పర్యటనకు వెళ్లారు. అక్కడ పలు డెవలప్ మెంట్ కార్యక్రమాలకు ప్రారంభోత్సవం శంకుస్థాపనలు చేస్తున్నారు. అయిదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ ఈ సారి భారీ అంచనాలతో ఉంది. బెంగాల్ లో గెలిచి తీరుతామని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రధాని సైతం చివరి రోజు ప్రచార సభలో తాను బెంగాల్ నుంచి తిరిగి వెళ్తున్నానని మే 4 ఫలితాల తరువాత బీజేపీ ప్రభుత్వ ఏర్పాటు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తిరిగి వస్తానని వ్యాఖ్యానించారు. నేడు బెంగాల్ లో రెండో విడత పోలింగ్ జరగనుంది. ఈ సమయంలో ప్రధాని మోదీ ఇంత రిలాక్స్ మూడ్ లో స్పోర్ట్స్ జర్సీలో కొత్త లుక్ లో ఫుట్ బాల్ ఆడుతూ కనిపించటం పైన సోషల్ మీడియాలో ఆసక్తి కర పోస్టులు కనిపిస్తున్నాయి.

## తెలంగాణకు కొత్త పోలీస్ బాస్

1993లో వరంగల్ రూరల్ ఏఎస్పీగా తొలిసారి బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత నిజామాబాద్ ఎస్పీగా ప్రొమోట్ అయ్యారు. నిజామాబాద్ ప్రాంతంలో నక్సలైట్ల నిర్మూలన కోసం నిర్వహించిన కూంబింగ్ ఆపరేషన్ లో కీలక పాత్ర పోషించారు. ఆ తర్వాత కృష్ణా జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు.

## హైదరాబాద్‌లో భారీగా డ్రగ్స్ సీజ్

ఈ మత్తు పదార్థాలను 16 సీల్డ్ ప్యాకెట్లలో పెట్టి విదేశాల నుంచి తీసుకువస్తుండగా తనిఖీలు చేపట్టిన డీఆర్ఐ అధికారులు సీజ్ చేశారు. ఆ ప్రయాణికుడి తీరుపై అనుమానం వచ్చిన డీఆర్ఐ అధికారులు అతడిని తనిఖీ చేయగా మత్తు పదార్థాలు దొరికాయి. దీంతో ఆ ప్రయాణికుడిని అరెస్ట్ చేసిన అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విదేశాల నుంచి హైదరాబా ద్‌లోకి భారీగా డ్రగ్స్ వస్తున్న నేపథ్యంలో రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ఎయిర్‌పోర్టులో మరింత ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు.

## ఒకసారి చేతులు కలిపితే పూర్తి బాధ్యత మాదే

ఏపీ, విశాఖలో పెట్టుబడులు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గూగుల్ క్లౌడ్ గ్లోబల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వైస్ ప్రెసిడెంట్ బికాష్ కోలేతో పాటు 49 కంపెనీల ప్రతినిధులు, పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు."దశాబ్దాలుగా దేశ ఖనిజ సంపదను ప్రపంచానికి అందించిన విశాఖ నగరం.. ఉక్కు పునాదులపై నిర్మితమైంది. కానీ నేడు, ఈ ఉక్కు నగర పునాదులను కృత్రిమ మేధ (ఏఐ) విప్లవంపై నిర్మించబోతున్నాం. మన దేశ భవిష్యత్తును వైజాగ్ నిర్మించబోతోందని నేను బలంగా విశ్వసిస్తున్నాను" అని లోకేష్ పేర్కొన్నారు. ప్రపంచం భారీ పరిశ్రమల నుంచి డిజిటల్ మౌలిక సదుపాయాల వైపు, తయారీ నుంచి మెషిన్ ఇంటెలిజెన్స్ వైపు వేగంగా మారుతోందని, ఈ మార్పులో విశాఖ కీలక పాత్ర పోషించనుందని తెలిపారు.

గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటు చరిత్రాత్మకమని మంత్రి అభివర్ణించారు. దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అయిన 15 బిలియన్ డాలర్లతో పాటు, ఒక గిగా వాట్ సామర్థ్యం గల డేటా సెంటర్ ఎకోసిస్టమ్ ఇక్కడ రూపుదిద్దుకోనుందని తెలిపారు. తొలిసారిగా విశాఖలో కేబుల్ ల్యాండింగ్ స్టేషన్లు ఏర్పాటు కానున్నాయని, కనెక్టివిటీ విషయంలో ఇతర రాష్ట్రాలతో దీటుగా పోటీ పడతామని చెప్పారు. "ఒకప్పుడు ఓడరేవులు ఈ నగరాన్ని ప్రపంచంతో భౌతికంగా కలిపితే, ఇప్పుడు ఈ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్లు డిజిటల్‌గా అనుసంధానిస్తాయి. ఈ పెట్టుబడి వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 2 లక్షల ఉద్యోగాలు వస్తాయి. ఇది కేవలం ఒక ప్రాజెక్ట్ కాదు, ఆర్థికాభివృద్ధికి ఒక మల్టిప్లయర్," అని లోకేష్ వివరించారు.2047 నాటికి విశాఖ ఎకనమిక్ రీజియన్‌ను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని లోకేష్ స్పష్టం చేశారు. ఇటీవల ఆర్సెలార్ మిట్టల్‌తో కలిసి గ్రీన్ స్టీల్ సిటీకి శంకుస్థాపన చేశామని, అదేవిధంగా ఏఐ, డేటా, ఫార్మా, మెడికల్ డివైసెస్ రంగాల్లో భారీ అభివృద్ధి జరగనుందని తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధిని ఉదాహరణగా చూపుతూ, "ఒకప్పుడు సైబర్ టవర్స్ నిర్మాణానికి చంద్రబాబు గారు సంకల్పించినప్పుడు అందరూ ఎగతాళి చేశారు. కానీ, స్పష్టమైన విజన్‌తో అది సాధ్యమైంది. హైదరాబాద్‌లో 30 ఏళ్లలో సాధించిన అభివృద్ధిని, విశాఖలో రాబోయే 10 ఏళ్లలోనే సాధించి చూపిస్తాం," అని ధీమా వ్యక్తం చేశారు.ఆంధ్రప్రదేశ్ నూతన రాష్ట్రమని, అందుకే తమలో అభివృద్ధి పట్ల కసి, పట్టుదల ఎక్కువగా ఉన్నాయని మంత్రి అన్నారు. "చరిత్రలో నాలుగుసార్లు రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవాల్సిన అవసరం మాకు పడింది. మొదట మద్రాసులో, తర్వాత కర్నూలు రాజధానిగా, ఆ తర్వాత హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకుని విడిపోయాం. ఈ అనుభవమే మమ్మల్ని ముందుకు నడిపిస్తోంది. మమ్మల్ని ఒక స్టార్టప్‌లా చూడండి" అని పారిశ్రామికవేత్తలను కోరారు. మా కేబినెట్‌లో 25 మంది మంత్రుల్లో 17 మంది, శాసనసభ్యుల్లో సగం మంది కొత్తవారేనని, అందరం ఉత్సాహంతో పనిచేస్తున్నామని చెప్పారు.

# గులాబీ దళం రీలోడెడ్

సెంటిమెంట్ వేరు, ఇప్పటి రాజకీయ అవసరాలు వేరు. ఆనాడు ప్రత్యేక రాష్ట్రం అనే ఏకైక లక్ష్యం విద్యార్థులను భావోద్వేగంతో ఏకం చేసింది. కానీ నేడు ఉపాధి కల్పన, ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్ వంటి అంశాలే విద్యార్థి రాజకీయాలను శాసిస్తున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ వంటి వారి నేతృత్వంలో అసెంబ్లీ ముట్టడి, ఫీజుల బకాయిలపై నిరసనలు చేపడుతూ యాక్టివ్ అవుతున్నారు. కానీ, రాజకీయ ప్రయోజనాల కోసం చేసే పోరాటాలకు విద్యార్థులు ఏ మేరకు స్వచ్ఛందంగా కదులుతారనేది ప్రశ్నార్థకమే.కేసీఆర్ కేవలం నిరసనలకే పరిమితం కాకుండా, యువతకు రాజకీయ ప్రాధాన్యత కల్పించే దిశగా అడుగులు వేస్తున్నారు. కాలేజీ స్థాయిలోనే నాయకత్వ లక్షణాలు పెంచి, వారిని భవిష్యత్ ఎన్నికల ముఖచిత్రంగా చూపడం ద్వారా కొత్త రక్తాన్ని పార్టీలోకి ఎక్కించాలనుకుంటున్నారు. ప్రభుత్వంపై పోరాడే క్రమంలో విద్యార్థులు ఎదుర్కొనే కేసులను, సమస్యలను పార్టీ అండగా నిలబడి చూసుకుంటుందని భరోసా ఇవ్వడం ద్వారా వారిని యాక్టివ్ మోడ్ లోకి తీసుకురావాలని చూస్తున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై విద్యార్థుల్లో ఉన్న చిన్నపాటి అసంతృప్తిని కూడా వదులుకోకూడదని బీఆర్ఎస్ భావిస్తోంది.

ప్రత్యేకించి విద్యా రంగానికి కేటాయింపులు, నిరుద్యోగ భృతి వంటి హామీలపై ఉన్న వ్యతిరేకతను విద్యార్థి కమిటీల ద్వారా క్షేత్రస్థాయికి తీసుకెళ్లడం కేసీఆర్ మాస్టర్ ప్లాన్. విద్యార్థులు రోడ్లెక్కితే అది సృష్టించే ఇంపాక్ట్ మీడియాలోనూ, ప్రజల్లోనూ బలంగా ఉంటుంది. ఇది రాజకీయంగా బీఆర్ఎస్‌కు మళ్లీ పూర్వవైభవం తీసుకువస్తుందని ఆశిస్తున్నారు.విద్యార్థులను రాజకీయాల కోసం రోడ్లపైకి తీసుకురావడం కేసీఆర్ లాంటి చతురత కలిగిన నేతకు పెద్ద కష్టమేమీ కాకపోవచ్చు. కానీ, కేవలం ప్రభుత్వంపై విమర్శలకే పరిమితం కాకుండా, విద్యార్థుల కెరీర్‌కు బీఆర్ఎస్ ఏ రకమైన భరోసా ఇస్తుందనే స్పష్టత ఇవ్వాల్సి ఉంటుంది. రాజకీయ సమీకరణలు మారుతున్న తరుణంలో, ఈ విద్యార్థి కమిటీలు బీఆర్ఎస్‌కు ఏ మేరకు బూస్టర్ డోస్ గా మారుతాయో చూడాలి. ఏది ఏమైనా, కేసీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి సెగ పుట్టించడం ఖాయం అనుకోవచ్చు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



మంచిర్యాల,ఏప్రిల్ 28 (తెలంగాణ వాణి) ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో కొనసాగుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు, భోజనశాల, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో సకల సదుపాయాలు కల్పించి నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యాబోధన అందిస్తుందని, ఈ క్రమంలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులు ఎంపిక చేసి ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్లకు నిర్మించుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత ఇసుకను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మండలంలోని రేగులగూడ గ్రామంలో గల ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, పరిసరాలు, మెనూ అమలు సమస్యలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాటరీల చోరీ కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్



మందమర్రి టౌన్ ఏప్రిల్ 28 (తెలంగాణ వాణి విలేకరి ) సింగరేణి ఏరియా స్టోర్ లోని బ్యాటరీల దొంగత నం కేసును మందమర్రి పోలీసులు చేదించారు. మందమర్రి సి ఐ పర్స రమేష్ కథనం ప్రకారం ఈ నెల 25 న సింగరేణి ఏరి యా స్టోర్స్ లోని బ్యాటరీ లు దొంగతనానికి గురి అయ్యా యని ఫిర్యాదు రాగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మంగళవారం ఎస్ ఐ నరేష్ తన సిబ్బం దితో వెళ్లి నార్లాపూర్ గ్రామం హైవే పైన వెహిక ల్ చెకింగ్ చేస్తుండగా ఒక ఆటో పోలీసులను చూసి అను మానస్పదంగా వెనుకకు తిప్పుకొని పారిపోతు న్నారని తెలిపారు. పోలీ సులు వాళ్లని అడ్డుకొని విచారించగా ఆటోలో 25 బ్యాటరీలు దొరికాయని దాంట్లో ఉన్న ముగ్గురు వ్యక్తులైన ధన కుంట్ల మునియప్ప రామన్ కాలనీ,జన్నే నరేంద్ర మందమర్రి యాపల్, గాజుల శివప్రసాద్ ఇంద్రా నగర్ మందమర్రి అను వ్యక్తులను విచారించగా ఆటోలో ఉన్న బ్యాటరీలని సింగరేణి ఏరియా స్టోర్స్ లో ఈ నెల 20.న దొంగ తనం చేసినట్లు ఒప్పు కున్నారని అన్నారు. ఈ మెరకు వారి పై కేసు నమో దు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ రమేష్ నేరస్తులను పట్టుకున్న మందమర్రి ఎస్ఐ నరేష్,సిబ్బంది రాకేష్, మహేష్, కృష్ణ, శ్రీనివాస్ ను అభినందించారు.

## భాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి వివేక్



మందమర్రి టౌన్ ఏప్రిల్ 28 (తెలంగాణ వాణి విలేకరి ) మందమర్రి పట్టణం లోని పాత బస్టాండ్ శాంతినగర్ కు చెందిన బండారి రాజేష్ గౌడ్ ఇటీవల వడదెబ్బతో మృతి చెందగా మంగళ వారం రాష్ట్ర కార్మిక మైనింగ్ శాఖ మంత్రివర్యు లు డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి భాధిత కుటుంబాన్ని పరామర్శిం చి వారి కుటుంబాన్ని ఓదార్చి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చా రు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధా న కార్యదర్శి సోతుకు సుదర్శన్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్,పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బుర్ర ఆంజ నేయులు గౌడ్,రాయ భారపు కిరణ్, సామ్యూల్, శ్రీనివాస్, రాజేష్, క్రాంతి కుమార్ శ్రీనివాస్, అరుణ్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య చికిత్సకు ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ ఏప్రిల్ 28: (తెలంగాణ వాణి ప్రతినిధి) పేదలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తానని, అవసరమైన వారికి నిమ్స్ లో ఎల్వోసీ అందజేస్తున్నట్లు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు. నగరంలోని సుభాష్ నగర్ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం పలువురికి ఎల్ వోసీ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలో అర్హులైన పేదలకు ఎల్ వోసీ ఇప్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి పరిస్థితిని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళుతున్నట్లు పేర్కొన్నారు. నగరంలోని మాలపల్లి కి చెందిన అహ్మది బేగం నరాల సంబంధిత వ్యాధితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో నిమ్స్ లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో రూ.5 లక్షల ఎల్ వోసీ అందజేశామన్నారు. పార్టీలకతీతంగా ప్రజల ప్రాణాలను కాపాడటమే తన కర్తవ్యం అని పేర్కొన్నారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి రోగికి తక్షణ సహాయం అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# బాల్య వివాహాల రహిత జిల్లాగా మెదక్ ను తీర్చిదిద్దాలి అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ (తెలంగాణ వాణి ప్రతినిధి) మెదక్ పట్టణం రాందాస్ చౌరస్తాలో మహిళా,శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహం బతుకు ఆగం అనే నినాదంతో రాందాస్ చౌరస్తాలో మానవహారం చేపట్టారు.. ఈ కార్యక్రమానికి మెదక్ అదనపు కలెక్టర్ నాగేష్ మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బాల్య వివాహాన్ని ఆపి ఆరోగ్యకరమైన విద్యావంతమైన సురక్షిత సమాజాన్ని నిర్మించాలని మెదక్ అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు బాలికల సంరక్షణ కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అనేక చట్టాలు హక్కులు తీసుకువచ్చిందని వాటిని సద్వినిగం చేసుకోవాలని కోరారు అనంతరం బాల్యవివాహాలను రద్దు చేయాలని ప్రతిజ్ఞ చేశారు బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన కల్పించాలని బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి,డీఎఫ్.ఓ జోజి, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డీఈఓ విజయ, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్ ఇతర శాఖల జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు వార్డు కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ తో కలిగే దుష్ప్రభావాలపై విస్తృత ప్రచారం చేయాలి

**అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**



రాజన్న సిరిసిల,ఏప్రిల్ 28 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) : జిల్లాలో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగంతో వచ్చే దుష్ప్రభావాలపై విస్తృత ప్రచారం చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై ప్రచారంలాంటి పలు అంశాలపై చర్చించారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో డీ అడిక్షన్ కౌన్సిలింగ్ కేంద్రం ప్రారంభించామని, డ్రగ్స్ బాధితులకు చికిత్స, కౌన్సిలింగ్ పూర్తి స్థాయిలో అందిస్తున్నామని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, అదే సమయంలో డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలపై పోలీస్, ఎక్సైజ్, విద్యాశాఖ, వైద్య శాఖ ఆధ్వర్యంలో ప్రచారం చేస్తున్నామన్నారు. వివిధ షాపులలో నిరంతరం ఆకస్మిక తనిఖీలు చేస్తున్నామని ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు,ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా,సంపత్ కుమార్, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు చల్ల పంపిణీ చేసిన సర్పంచ్ బోయిని దేవరాజ్



కోనరావుపేట (తెలంగాణ వాణి ప్రతినిధి) కోనరావుపేట మండలంలోని మల్కాపేట గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశంలో కూలీలకు స్థానిక సర్పంచ్ మరియు మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు బోయిని దేవరాజ్ చల్ల ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఎండలు తీవ్రంగా ఉన్న దృష్ట్యా పని ప్రదేశంలో కూలీలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత దృష్ట్యా ఉపాధి కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పని ప్రదేశంలో వడదెబ్బ తగలకుండా చల్లని పానీయాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఉపాధి అవకాశాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని, అదే సమయంలో తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూలీలతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# జనగణన అవగాహన కార్యక్రమం



నాగిరెడ్డిపేట (తెలంగాణ వాణి ప్రతినిధి) నాగిరెడ్డిపేట మండలంలో జన గణన శిక్షణ కార్యక్రమంలో భాగంగా జన గణన చేసే విధానంపై అవగాహన కల్పిస్తున్న శిక్షకులు . ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్వో, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# సేంద్రీయ వ్యవసాయ పొలాన్ని సందర్శించిన వ్యవసాయ అధికారి



రాజపేట ఏప్రిల్: 28(తెలంగాణ వాణి విలేకరి) యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి రాజాపేటకు చెందిన స్వరన్ పాల్ సింగ్ యొక్కసేంద్రియ వ్యవసాయ పొలాన్ని సందర్శించారు.

రైతు పండిస్తున్నటు వంటి సమగ్ర సేంద్రియ వ్యవసాయ పద్ధతులను రైతు ద్వారా అడిగి తెలుసుకున్నారు .జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రాబోయే రోజులలో అందరూ రైతులు ఈ విధానాన్ని అవలంబించాలని రైతు చేస్తున్నటువంటి పనిని సంతృప్తి వ్యక్తం చేసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల వ్యవసాయ అధికారిని, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ అధికారమే లక్ష్యంగా పనిచేద్దాం

**చర్ల బీఆర్ఎస్ యూత్ నాయకులు కుప్పల నిరంజన్ పిలుపు**



చర్ల (తెలంగాణ వాణి) తెలంగాణలో మళ్లీ అధికారాన్ని సాధించడం లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని చర్ల బీఆర్ఎస్ యూత్ నాయకులు కుప్పల నిరంజన్ పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతం, ప్రజల మద్దతు సాధనలో ప్రతి కార్యకర్త ముందుండాలని ఆయన సూచించారు.

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో బీఆర్ఎస్ ప్రభుత్వ పాత్ర విశేషమని పేర్కొన్న నిరంజన్, గతంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా లాభం చేకూర్చాయని తెలిపారు. రైతులు, మహిళలు, యువత, పేదల కోసం అనేక పథకాలు అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిన పార్టీగా బీఆర్ఎస్ నిలిచిందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీ శ్రేణులు మరింత ఐక్యంగా పనిచేస్తే, మళ్లీ అధికారంలోకి రావడం సాధ్యమని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకుని, వారికి అండగా నిలవడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలకు మళ్లీ మంచి రోజులు తీసుకురావడమే లక్ష్యంగా బీఆర్ఎస్ ముందుకు సాగుతోందని, అందుకోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని కుప్పల నిరంజన్ కోరారు.

## జీవన్ రెడ్డిని కలిసిన నాగిరెడ్డిపేట్ బిఆర్ఎస్ నాయకులు



నాగిరెడ్డిపేట్ మండలం ఏప్రిల్ 28:(తెలంగాణ వాణి ప్రతినిధి) నాగిరెడ్డిపేట్ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం రోజున నూతనంగా బి ఆర్ ఎస్ పార్టీ లోకి చేరిన మాజీ ఎంఎల్ సి, జగిత్యాల బిడ్డ జీవన్‌రెడ్డి ని మర్యాదపూర్వకంగా మాజీ యెల్లారెడ్డి శాసన సభ్యుల జాజాల సురేందర్ ఆధ్వర్యంలో నేడు నాగిరెడ్డిపేట మండలంలోని ప్రతాప్ రెడ్డి స్వగృహంలో కలిసారు. జీవన్‌రెడ్డిని ఆత్మీయంగా హతుకున్నారు.శాలువతో సత్కారించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఏఎంసీ చైర్మన్ ప్రతాపరెడ్డి , మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గుర్రాల సిద్ధిరాములు, గోపాల్పేట సర్పంచ్ రాగవపల్లి వంశీకృష్ణ గౌడ్ , వాడి సర్పంచ్ మన వెంకట్ , మాజీ పోచారం ఎంపీటీసీ దుర్గా రెడ్డి , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## ధారి మైసమ్మ అమ్మవారి విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవం



పెద్దపల్లి (తెలంగాణ వాణి ప్రతినిధి ) పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం పరిధిలోని బసంత్ నగర్ వద్ద నిర్వహిస్తున్న ధారి మైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం రెండవ రోజు పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగాయి. ఈ కార్యక్రమానికి రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి రాజ్ ఠాకూర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని పూజలు సమర్పించారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తి పారవశ్యంతో నిండిపోయింది. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, నేడు జరగనున్న ధారి మైసమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి భక్తులు భారీ సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు. ఈ మహోత్సవం ఆధ్యాత్మికంగా, సాంప్రదాయబద్ధంగా ఎంతో ప్రాముఖ్యత కలిగినదని, అందరూ కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## బాలల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత.

**- చిన్న పిల్లల హక్కులకు ఇబ్బంది వెంటనే**

**1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలి**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




పెద్దపల్లి (తెలంగాణ వాణి ప్రతినిధి) ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, బాలల సంరక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న మిషన్ వాత్సలయ్, అంగన్వాడీ సేవలు, ప్రీ-ప్రైమరీ విద్య, బాలల సదనాల ద్వారా పిల్లల సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రతి బాలుడికి నాణ్యమైన విద్య, సముచిత పోషకాహారం, సురక్షిత వాతావరణం పొందే హక్కు ఉందని స్పష్టం చేశారు. ఏ చిన్నారికి అయినా సమస్యలు ఎదురైతే వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాలో విద్యా రంగంలో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు నాణ్యత పెంపుపై దృష్టి సారిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల చదివే సామర్థ్యం ( ఓ ఆర్ ఎఫ్ ), పఠన అవగాహన ( ఆర్ సి ) వంటి సూచికల్లో గణనీయమైన మెరుగుదల నమోదైందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లలకు సమతుల్య పోషకాహారం అందిస్తూ, వారి ఎదుగుదలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ఆర్.బీ.ఎస్.కే కార్యక్రమం ద్వారా పిల్లలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ, ఏ ఆరోగ్య సమస్య ఉన్నా తక్షణ చికిత్స అందిస్తున్నామని, అవసరమైతే శస్త్రచికిత్సలను కూడా ఉచితంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.అనంతరం బాల్యవివాహాల రహిత గ్రామంగా ఎంపికైన పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ కు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్‌ను అందజేశారు. బాల్యవివాహాల నిర్మూలనలో గ్రామ ప్రజలు చూపిన చైతన్యం అభినందనీయమని కలెక్టర్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్ రావు,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కెమిస్ట్రీ అభ్యర్థుల ఉద్యోగ మేళా!

హనుమకొండ (తెలంగాణ వాణి) హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఈ నెల 30న ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సూపర్ జ్యోతి వెల్లడించారు. కళాశాల ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో ప్రముఖ మ్యాట్రిక్స్ ఫార్మా కంపెనీ సహకారంతో ఈ ఉద్యోగ మేళా జరుగనుంది. ఈ సందర్భంగా నిర్వహించిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం ఓఎస్డీ ప్రొఫెసర్ వెంకటరామిరెడ్డి పాల్గొని విద్యార్థులకు మార్గదర్శక సూచనలు చేశారు. ప్రస్తుత కాలంలో నైపుణ్యాల అభివృద్ధి కీలకమని, ఇలాంటి ఉద్యోగ మేళాలు విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ ఉద్యోగ మేళాలో కెమిస్ట్రీ తో డిగ్రీ , పీజీ పూర్తి చేసిన అభ్యర్థులు, ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ప్లేస్‌మెంట్ సెల్ అధికారి డాక్టర్ జితేందర్ పాల్గొన్నారు.

## కేసులలో సమగ్ర విచారణ చెప్పట్టి నిందుతులకు
# శిక్షలు పడేవిధంగా కృషి చేయాలి

**ఆధునిక సాంకేతికతను**

**వినియోగించుకుని దొంగతనం**

**కేసులు చేధించాలి**

**ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో**

**భాగంగా పిల్లల రక్షణ,డ్రగ్స్ అడ్డుకట్టపై**

**విస్తృతంగా అవగాహన కల్పించాలి**

**జిల్లా ఎస్పి మహేష్ బి.గితే**



రాజన్న సిరిసిల్ల,ఏప్రిల్ 28 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) : జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ వారీగా పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తులో ఉన్న కేసులు, వారెంట్ల అమలు, పోలీస్ సిబ్బంది పనితీరును ఎస్పీ సమగ్రంగా సమీక్షించారు.ఇప్పటివరకు నమోదైన కేసులు, పెండింగ్‌లో ఉన్న పాత కేసులపై ప్రత్యేకంగా దృష్టి సారించిన ఎస్పీ వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. నమోదైన ప్రతి కేసులో సమగ్ర విచారణ చేపట్టి నిందుతులకు శిక్షలు పడే విధంగా కృషి చేయాలని, పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలన్నారు. ప్రాసిక్యూషన్లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను తప్పించుకుని తిరుగుతున్న నిందితులపై పకడ్బందీగా అమలు చేయాలనలన్నారు. దొంగతనాల నివారణ, కేసుల ఛేదనపై సమీక్షిస్తూ, నేరస్తులను పట్టుకోవడంలో ఆధునిక సాంకేతికతను వినియోగించుకొని కేసులు చేదించి రికవరీ శాతం పెంచి బాధితులకు వారి సొత్తును తిరిగి అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరిస్తూ ప్రజలను, వ్యాపారస్థులను భాగస్వామ్యం చేస్తూ సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా పిల్లల రక్షణ మరియు డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా నిర్వహిస్తున్న వారోత్సవాల సందర్భంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ వలన కలిగే దుష్పరిణామాలు, అలాగే పిల్లల రక్షణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, పెట్రోలింగ్ చేసే సమయాల్లో ఆకస్మికంగా రౌడీ, హిస్టరీ షీట్స్ కలిగి ఉన్న వారిని తనిఖీ చేయాలని ఆదేశించారు. గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణయే లక్ష్యంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలని మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదలకు కారణం అయ్యే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, సీ.ఐ లు, ఆర్.ఐ లు,ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పును పునర్ సమీక్షించి
# విద్యార్థులకు న్యాయం చేయాలి

**బిఆర్ఎస్వి కేయూ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్**



తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో, (ఏప్రిల్ 28) : ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బి ఆర్ ఎస్ వి ఫీజు పోరుబాట కార్యక్రమంలో భాగంగా కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల నందు ఫీజురియంబర్స్ మెంట్ విషయంలో హైకోర్టు తీర్పును పునర్ సమీక్షించాలని కోరుతూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు ఉత్తరాలు రాశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్వి కేయూ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల శరత్ చంద్ర మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా స్కాలర్షిప్స్,ఫీజురియంబర్స్ మెంట్ ఎత్తివేసే కుట్ర చేస్తుందని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వ మొదటి విడత లోనే బకాయిలను చెల్లిస్తామని హామీ ఏమైందని వారి ప్రశ్నించారు ? హైకోర్టు తీర్పుతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని, ప్రైవేటు, ప్రభుత్వ, ఎయిడెడ్ విద్యాసంస్థలకు బకాయిలు విడుదల లేకపోవడంతో భారంగా మారిందని,పలుమార్లు విద్యార్థి సంఘాలు,విద్యాసంస్థల యాజమాన్యాలు ఆందోళనలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో విద్యా సంస్థల యాజమాన్యాలు హైకోర్టు ను ఆశ్రయించాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయకపోవడం వలన హైకోర్టు విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేసుకోవాలని తీర్పు ఇచ్చిందని వారు ఆరోపించారు, ఈ తీర్పుతో పేద,బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువులు కొనసాగించలేని దుస్థితి ఏర్పడిందని,దీనికి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్నారు.పేద విద్యార్థుల ప్రయోజనాల కోసం హైకోర్టు ఈ తీర్పును పునర్ సమీక్షించాలని కోరుతూ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కి పోస్టు కార్డ్స్ ను పంపిస్తూ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి విద్యార్థి నాయకులు రాష్ట్ర కార్యదర్శి సంగని సూర్య కిరణ్,రూరల్ జిల్లా కోఆర్డినేటర్ పోచంపల్లి రఘుపతి, రాష్ట్ర నాయకులు గొల్లపల్లి వీరస్వామి,కందికొండ తిరుపతి, కొనకటి ప్రశాంత్ , పస్తం అనిల్, కోరపల్లి రాజేష్, బొమ్మ ఉజ్వల్, సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు చిర్ర ప్రకాష్ గౌడ్, అరుణ్ కుమార్,మహమ్మద్ ఇస్మాయిల్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐ-ఎంఎల్‌తో వ్యాపార నిర్ణయాలకు దారి

**గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఐదు రోజుల ఆన్‌లైన్ కార్యశాల**

GITAM
DEEMED TO BE UNIVERSITY

పటాన్‌చెరు, ఏప్రిల్ 28 (తెలంగాణ వాణి రిపోర్టర్): వ్యాపార నిర్ణయాల్లో కృత్రిమ మేధస్సు (ఏఐ), యంత్ర అభ్యాసం (ఎంఎల్) వినియోగంపై గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ మే 25 నుంచి 29 వరకు ఐదు రోజుల ఆన్‌లైన్ కార్యశాల (ఎండీపీ) నిర్వహించనుంది. డేటా ఆధారిత నిర్ణయాలకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమం లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. డిమాండ్ అంచనా, వినియోగదారుల విశ్లేషణ, మార్కెట్ విభజన, మోసం గుర్తింపు వంటి అంశాల్లో ఏఐ-ఎంఎల్ వినియోగంపై శిక్షణ ఇవ్వనున్నారు. ఆచరణాత్మక ఉదాహరణలతో పాల్గొనే వారికి అవగాహన కల్పించనున్నారు. నిర్వహణ, వాణిజ్యం, ఆర్థిక శాస్త్రం, ఇంజనీరింగ్ తదితర విభాగాల అధ్యాపకుల కోసం ఈ కార్యశాలను రూపొందించారు. డేటా ఆధారిత పద్ధతులపై ప్రాయోగిక శిక్షణ అందించనున్నారు. డాక్టర్ ఎం. కామాక్షయ్య ప్రధాన శిక్షకుడిగా వ్యవహరిస్తారు. కార్యశాల అనంతరం పాల్గొనేవారికి ఏఐ-ఎంఎల్ పద్ధతులపై అవగాహనతో పాటు, వాటిని వ్యాపార నిర్ణయాల్లో వినియోగించే సామర్థ్యం పెరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. నమోదు వివరాల కోసం jpaul@gitam.edu కు ఈమెయిల్ చేయాలని లేదా డాక్టర్ జోసెఫ్ పాల్‌ను సంప్రదించాలని సూచించారు.

## విద్యార్థులకు రావాల్సిన ఫీజు బకాయిలు విడుదల చేసే వరకు పోరాటం కొనసాగిస్తాం

**ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశీ**




జూలూరుపాడు (తెలంగాణ వాణి ప్రతినిధి) రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నేడు జరుగు హలో విద్యార్థి చలో సీఎం ఇంటికి కార్యక్రమానికి బయలుదేరి వెళుతున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు వంశీ నీ జూలూరుపాడు పోలీసులు రాత్రి అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన ఫీజు బకాయిలు విడుదల చేయమంటే అక్రమ అరెస్టు చేసి విద్యార్థి ఉద్యమాన్ని అణిచివేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని వారు ఆరోపించారు. తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోతే విద్యార్థులు ఏకం చేసి రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని వంశీ హెచ్చరించారు. రాష్ట్ర వ్యాపితంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర ఈ రాష్ట్ర ప్రభుత్వం చేసిందని వారు మండిపడ్డారు.తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వారితో పాటు జిల్లా సమితి సభ్యులు గుగులోతు అనిల్ కుమార్ ,బానోతు బాలాజీ ని కూడా అరెస్టు చేశారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డికి ఘన స్వాగతం



ఎల్లారెడ్డి (తెలంగాణ వాణి ప్రతినిధి) ఎల్లారెడ్డి మండలంలోని ఆల్మాజిపూర్ గ్రామానికి చెందిన సుభాష్ రెడ్డి దగ్గర బంధువైన నాయకుడు కాంగ్రెస్ పార్టీని వీడి ఇటీవల బారాస లో చేరిన మాజీ మంత్రి సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి ఎల్లారెడ్డి మండలంలోని అల్మాజిపూర్ గ్రామంలో గల తన బంధువైన సుభాష్ రెడ్డి ఇంటిలో జరిగిన విందు కార్యక్రమానికి హాజరయ్యారు. బారాస పార్టీలో చేరిన తొలిసారి మాజీ శాసనసభ్యులు సురేందర్ తో మొదటిసారిగా మండలానికి వచ్చిన సందర్భంగా బారాస నాయకులు ఆదిమూలం సతీష్ కుమార్ జలంధర్ రెడ్డి ఏగుల నర్సింహులు సర్పంచ్ గంగారెడ్డి మరియు కృష్ణారెడ్డిలో ఆయనకు శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందించి ఆహ్వానం పలికారూ.

## మంత్రి సీతక్క పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్, ఏప్రిల్ 28 : (తెలంగాణ వాణి ప్రతినిధి) రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క బుధవారం నిజామాబాద్ జిల్లాలో పర్యటించనున్న నేపధ్యంలో మంత్రి పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో ఇంచార్జి మంత్రి పాల్గొననుండగా, కలెక్టర్ ఆడిటోరియంను సందర్శించారు. ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఇంచార్జి అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, డీఆర్డీఏ సాయన్న, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, డీడబ్ల్యూఓ పద్మ తదితరులు ఉన్నారు.

## అన్నారుగూడెంలో ఘనంగా జరిగిన అంగన్వాడి గ్రాడ్యుయేషన్ డే

### కార్యక్రమానికి హాజరైన సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉప సర్పంచ్ కెవి.




తల్లాడ (తెలంగాణ వాణి) మండల పరిధిలో అన్నారుగూడెం గ్రామాలో అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి కార్యకర్తల సమక్షంలో అంగన్వాడి గ్రాడ్యుయేషన్ డే మంగళవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ గ్రాడ్యుయేషన్ డే ఉత్సవాలకు గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,ఉప సర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు(కె.వి) హాజరయ్యారు. ముందుగా వారు పిల్లలకు న్యూట్రిషన్, అక్షరాభ్యాసం, గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించి.పిల్లలకు ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ లో భాగంగా తదుపరి పిల్లలు ప్రైమరీ స్కూల్ లో అడ్మిషన్ పొందేందుకు సర్టిఫికెట్స్ అందజేశారు. సాంస్కృతిక ఆటల పోటీలలో గెలుపొందిన పిల్లలకు బహుమతి ప్రధానం చేశారు.అనంతరం సర్పంచ్, ఉప సర్పంచ్ లు మాట్లాడుతూ మన గ్రామంలో అంగన్వాడీ కేంద్రాల పనితీరు చాలా బాగుందని, ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో కూడా పిల్లలకు ఉంచి ఫ్రీ ప్రైమరీ ఎడ్యుకేషన్ అందజేయాలని గర్భిణీలకు,చంటి పిల్లలకు సరైన న్యూట్రిషన్ అందించి వారి ఆరోగ్య స్థితిని మెరుగుపరిచి బావి భారత పౌరులుగా తయారు చేయాలని వారు సూచించారు.ముఖ్యంగా అంగన్వాడి కేంద్రాలను సమర్థవంతంగా అడ్మినిస్ట్రేట్ చేస్తున్న సిడిపిఓ, సూపర్వైజర్లకు, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్లకు ఆయాలకు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు ఈ సందర్భంగా వారు తెలియజేస్తున్నామని చెప్పారు.ఈ సందర్భంగా వారు సిబ్బందని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు, విద్యా, వైద్యా,ఆరోగ్య, పంచాయతీరాజ్,ఈ జి యస్, రెవెన్యూ, ఆశా కార్యకర్తలు ,మల్టీపర్పస్ తదితర అన్ని విభాగాల సిబ్బంది,గర్భిణీ స్త్రీలు, చంటి పిల్లలు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల్లో అనుత్తీర్ణులు అయిన విద్యార్థులు నిరాశ చెందకూడదు

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్, ఏప్రిల్:28(తెలంగాణ వాణి ప్రతినిధి)ఇంటర్మీడియట్ పరీక్షల్లో అనుత్తీర్ణులు అయిన విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ నిరాశ చెందకూడదని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు.మంగళవారం సోఫీనగర్ కేజీబీవీలో ఇంటర్ పరీక్షల్లో అనుత్తీర్ణులు అయిన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ఆయన, పరీక్షల్లో ఫెయిల్ కావడం జీవితంలో అంతిమం కాదని, భయాన్ని విడనాడి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు.విద్యార్థులంతా ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. ముఖ్యంగా బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి, సమాజంలో ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని ప్రోత్సహించారు.పలు సబ్జెక్టులకు సంబంధించిన మెలుకువలను విద్యార్థులకు వివరించిన కలెక్టర్, ఏవైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు ఆచరణాత్మక బోధన అందిస్తే విద్యార్థుల్లో విషయ అవగాహన మరింత పెరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజు, మండల విద్యాధికారి సిద్ది పద్మ, కేజీబివి ప్రత్యేక అధికారి సుజాత, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా




నిర్మల్ (తెలంగాణ వాణి ప్రతినిధి) పెట్రోల్, డీజిల్ సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు కలుగకూడదని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరాపై సంబంధిత అధికారులతో మంగళవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న పెట్రోల్ బంకుల వివరాలు, రోజువారీగా పెట్రోల్, డీజిల్ అమ్మకాల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు తప్పనిసరిగా వచ్చిన స్టాక్, అమ్మిన స్టాక్, మిగిలిన స్టాక్ వివరాలు డైలీ స్టాక్ రిజిస్టర్ లో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ఎవరికి కూడా అవసరానికి మించి పెట్రోల్, డీజిల్ ఇవ్వరాదన్నారు. పెట్రోల్, డీజిల్ అక్రమ రవాణా, నిల్వ చేయకూడదన్నారు. కృత్రిమ కొరత సృష్టించరాదని పేర్కొన్నారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద పెట్రోల్, డీజిల్ అక్రమ రవాణా పై ప్రత్యేకంగా ఉంచాలన్నారు. జిల్లా ప్రజల అవసరాలను మేరకు పెట్రోల్, డీజిల్ సరఫరా చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్, ఏఎస్పీ లు అజ్మీరా సంకేత్ కుమార్, సాయి కిరణ్, ఆర్డీవో రత్నకళ్యాణి, పౌర సరఫరాల అధికారి రాజేందర్, డిఎంహెచ్ఓ రాజేందర్, బీసీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు శ్రీనివాస్, అంబాజీ, మోహన్ సింగ్, వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎస్సై ప్రవీణ్ కుమార్




ధర్మారం: ఏప్రిల్ 28 (తెలంగాణ వాణి) దరూల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ధర్మారం మండల కేంద్రంలో మంగళవారం వారసంత (అంగడి) కి వచ్చే ప్రజల దాహం తీర్చడానికి చల్లని మినరల్ వాటర్ తో చలివేంద్రం ఏర్పాటు చేయగా ఎస్సై యం ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం దారూల్ ఖైర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్ డాక్టర్ ఖద్దూస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవసేవే- మాధవసేవ, అని అంగడికి వచ్చే ప్రజల దాహం తీర్చడానికి చల్లని మినరల్ వాటర్ తో చలివేంద్రం ఏర్పాటు చేశామని తెలిపారు, అనంతరం మద్యం అన్ని దుష్కృత్యలకు తల్లి అని గోడపత్రిక విడుదల చేసారు. ఎస్సైని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు ఆబిద్, ధర్మారం మండల దరూల్ ఖైర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎండి గౌస్ బాబా, సొసైటీ సభ్యులు జఫర్, జావిద్, షకీల్, యఖుబ్, రఫీ, షరీఫ్, ఆజం, జకీర్, నూనె అజయ్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై ఎంపీడీవోకు వినతిపత్రం



నిర్మల్ - బాసర: ఏప్రిల్ 28 (తెలంగాణ వాణి ప్రతినిధి) నిర్మల్ జిల్లా బాసర మండలంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు. బాసర గ్రామంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు తక్షణమే ఇళ్లను మంజూరు చేయాలని కోరారు. ఇంకా ఒక నెలలో వర్షాకాలం ప్రారంభమయ్యే సూచనలు ఉన్న నేపథ్యంలో ఆలస్యం చేయకుండా ఇళ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వివరణ ఇస్తూ, ప్రస్తుతం ఎటువంటి పెండింగ్‌లు లేవని, కలెక్టర్ ఆదేశాలు వచ్చిన వెంటనే మంజూరైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను సాంక్షన్ చేస్తామని తెలిపారు. గత ఎనిమిది నెలలుగా కొంతమంది అర్హులైన లబ్ధిదారులు తమ పాత ఇళ్లను కూల్చివేసి కిరాయి ఇళ్లలో నివసిస్తున్నారని, వారికి అత్యవసరంగా ఇళ్ల మంజూరు అవసరమని విన్నవించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు పుట్నాల సాయినాథ్ మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నిరుపేద వధువు లకు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి



కొమురవెల్లి (తెలంగాణ వాణి ప్రతినిధి) ఏప్రిల్.28 సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని గురవన్నపేట గ్రామానికి చెందిన వరుగంటి కిష్టయ్య మనమ్మ దంపతుల కూతురు రాజేశ్వరి వివాహానికి మరియు బచ్చుల నరహరి విజయ దంపతుల కూతరు కౌవసల్య వివాహానికి 5000 రూపాయలు 25 కిలోల బియ్యం రోజు బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి మానవతదృప్తంతో 5000 రూపాయలు 25 కిలోల బియ్యం పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ గురువన్న పేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం కూతురు వివాహం చేయడానికి ఎంతో ఇబ్బంది పడుతున్నారని మా దృష్టికి రాగానే ఆ నిరుపేద కుటుంబానికి మా వంతు సహకారంగా నిలవాలని 5000 రూపాయలు అందజేశామన్నారు ఎన్ని ఆస్తులు డబ్బులు సంపాదించిన సంతోషం కలగని నిరుపేద కుటుంబలకు సహాయం చేయడంలో ఎంతో సంతోషం కలుగుతుందని అన్నారు కష్టాలలో ఉన్న వారికి మానవత్వంతో నా వంతు సహాయం చేస్తున్ననని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు

## కల్యాణలక్ష్మి -షాది ముబారక్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



భద్రాచలం (తెలంగాణ వాణి) దుమ్ముగూడెం మండలం ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన కల్యాణలక్ష్మి - షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్ఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. మండల నాయకుల సమక్షంలో 65 కుటుంబాలకు మొత్తం రూ.65,07,540 విలువైన చెక్కులు అందజేశారు. దుమ్ముగూడెం మండలంలోని 65 పేద కుటుంబాలకు ఎమ్ఎల్ఏ చేతుల మీదుగా చెక్కులు పంచారు. వీటిలో ఎస్టీ కేటగిరీకి 39, ఎస్సి కేటగిరీకి 11, బీసీ కేటగిరీకు 15 మందికి ప్రయోజనం చేకూర్చింది. ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఎమ్ఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకట్రావు, తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు రాష్ట్ర మారుమూలాలకు చేరువుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం మండలం 37 పంచాయతీల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## రెండు పెట్రోల్ బంకులను సీజ్ చేసిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

**పల్నాడు** కలెక్టర్ కృతిక శుక్లా జిల్లా లో రెండు పెట్రోల్ బంకులను సీజ్ చేసారు. నరసరావుపేట పట్టణంలోని ఫిల్లింగ్ స్టేషన్, పిడుగురాళ్లలో ఫిల్లింగ్ స్టేషన్ల సీజ్ చేసారు. . నిబంధనలకు విరుద్ధంగా ఇంధన అమ్మకాలు చేపట్టడంతో చర్యలు తీసుకున్నారు. జిల్లాలో పర్యటించి పెట్రోల్ బంకుల వద్ద పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

RNI No. APTEL/2012/53127

## నూతనంగా ఎన్నికైన మున్సిపల్ కోఆప్షన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



దేవరకొండ ఏప్రిల్ 28( తెలంగాణ వాణి ప్రతినిధి) దేవరకొండ మున్సిపాలిటీ కో ఆప్షన్ ఎన్నికను పురపాలిక కార్యాలయంలో చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, కమీషనర్ పూర్ణ చందర్ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ ప్రత్యేక సమావేశం, కో ఆప్షన్ సభ్యుల ఎన్నికల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన దేవరకొండ మున్సిపాలిటీ నాలుగురు కో ఆప్షన్ సభ్యులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఎన్నికైన సభ్యులు దేవరకొండ పట్టణ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన చర్యలపై కౌన్సిల్ సభ్యులకు సలహాలు సూచనలు అందజేయాలని కోరారు. కాంగ్రెస్ తరుపున బరిలో నిలిచిన నాలుగురు కోఆప్షన్ సభ్యులు ఏకగ్రీవంగా విజయం సాధించడంతో తమ పాలకవర్గానికి మరింత బలం చేకూరిందని తెలిపారు. ఈ ఎన్నికల్లో 12 మంది కాంగ్రెస్ కౌన్సిల్ సభ్యులతోపాటు ఆరుగురు బీఆర్ఎస్ సభ్యులు, ఒక్కరు ఇండిపెండెంట్, ఒక్కరు బీజేపీ కూడా మద్దతు తెలుపుతూ చేయి ఎత్తి బలపరచడంతో నాలుగు స్థానాలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కైవసం చేసుకుంది. మున్సిపాలిటీలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, మౌలిక వసతుల కల్పన, స్వచ్ఛత, పారదర్శక పాలన కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తారని ఆశిస్తున్నానని తెలిపిన ఆయన దేవరకొండ అభివృద్ధి పథంలో మీరు ముందుకు సాగేందుకు నా సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, మున్సిపల్ ఛైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు

**సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర**

**పక్క రాష్ట్రాల్లో కొరత కారణంగా సమీప జిల్లాల**

**బంక్‌లకు జనం క్యూ కడుతున్నారు**

**తెలంగాణలో డిమాండ్‌కు తగిన సప్లై ఉంది**

**పెట్రోల్,డీజిల్ కొరత భయాలు పెట్రోల్ బంకుల్లో డీజిల్**

**కొరత.నో స్టాక్" బోర్డులు**




హైదరాబాద్ (తెలంగాణ వాణి ప్రతినిది) మిడిల్ ఈస్ట్ లో టెన్షన్స్ కారణంగా క్రూడ్ ఆయిల్ కొరత కారణంగా దేశ వ్యాప్తంగా ఇంధన సమస్యలు తలెత్తిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్రంలో మరోసా రి పెట్రోల్ కొరత భయాలు పెరుగుతున్నాయి. పెట్రోల్ బంకుల్లో డీజిల్ కొరత..“నో స్టాక్”బోర్డులు దర్శనమిస్తుండడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు పెట్టడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర కీలక ప్రకటన చేశారు.తెలంగాణ రాష్ట్రంలో పెట్రోల్,డీజిల్ కొరత లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో డిమాండ్ కు తగ్గ సప్లై ఉందన్నారు.వాహన దారులు భయాందోళనకు గురి కావొద్దని కోరారు. పలు కారణాలతో కొన్ని పెట్రోల్ బంక్ లు మూసివేసినా... సమస్య పరిష్కారం కాగానే బంక్ లు ఓపెన్ చేస్తారని సివిల్ సప్లై కమిషనర్ తెలిపారు.పక్క రాష్ట్రాల్లో కొరత కారణంగా సమీప జిల్లాల్లోని బంకులకు వాహన దారులు భారీగా క్యూ కడుతు న్నారు.మేడ్చల్,శామీర్ పేట మండలాల్లో పలు ప్రాంతాల్లో డీజిల్ కొరత తీవ్రంగా కనిపి స్తోంది.అనేక పెట్రోల్ బంకుల్లో “నో స్టాక్”బోర్డులు దర్శనమిస్తున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేకంగా ట్రాన్స్‌పోర్ట్ రంగంపై ఈ కొరత ప్రభావం ఎక్కువగా పడుతోంది. ట్రక్కులు గంటల తరబడి బంకుల వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొందరు డ్రైవర్లు దూర ప్రాంతాలకు వెళ్లి డీజిల్ తీసుకురావాల్సి వస్తోంది. మరోవైపు డిమాండ్ పెరగడం కూడా కొరతకు కారణమని అధికారులు పేర్కొంటున్నారు.

## ఆర్లి గ్రామస్తుల వినతి

## - మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి హామీ



నిర్మల్ –దేగం: ఏప్రిల్ 28 ( తెలంగాణ వాణి ప్రతినిధి) నిర్మల్ జిల్లా నర్సాపూర్–జి మండలంలోని ఆర్లి గ్రామస్తులు మాజీ శాసనసభ్యులు జి. విట్టల్ రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలో మక్కా కొనుగోలు కేంద్రం ఏర్పాటు కోసం కృషి చేసినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మక్కా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంలో సహకరించిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు,వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు,మాజీ ఎమ్మెల్యే జి. విట్టల్ రెడ్డి లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గ్రామానికి సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారానికి దశలవారీగా చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా విట్టల్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మురళి,గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పిన కారు..నలుగురు దుర్మరణం



**విజయనగరం** పేరాపురం జాతీయ రహదారిపై పెను విషాదం నెలకొంది. కారు అతివేగంగా వచ్చి పాదచారులపైకి దూసుకెళ్లింది. తరువాత ఆగి ఉన్న లారీని గుత్తేదారుల కారు ఢీకొట్టింది. ఘటనలో నలుగురు మృతి చెందగా , మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. మృతుల్లో విశాఖకు చెందిన ఇరిగేషన్ కాంట్రాక్టర్ శ్రీనివాసరావు సహా ముగ్గురు పాదచారులు వున్నారు. ఘటన స్థలాన్ని ఎస్పీ దామోదర్ పరిశీలించారు. మహారాజా ఆసుపత్రికి క్షతగాత్రులను తరలించారు. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు నిర్ధారించారు.

## గోనెపూడిలో వెలుగులు నింపిన పీఎం సూర్య ఘర్ పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు



**నరసరావుపేట** నరసరావుపేట మండలం గోనెపూడి గ్రామంలో సోమవారం సరికొత్త వెలుగులు ప్రసరించాయి. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన కింద ఎస్సీ, ఎస్టీ యూఎల్ఏ మోడ్‌లో ఏర్పాటు చేసిన సోలార్ ఫలకాలను విద్యుత్ గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు అంకితం చేశారు. గ్రామంలో ఎంపిక చేసిన 40 ఎస్సీ కుటుంబాల ఇళ్లపై సోలార్ ప్యానెళ్లను అమర్చారు. వీటన్నింటినీ నెట్ మీటరింగ్ విధానంలో గ్రిడ్‌కు అనుసంధానించడంతో సోమవారం నుంచి లబ్ధిదారుల ఇళ్లలో సోలార్ విద్యుత్ వినియోగం మొదలైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగులు నింపే పథకం ఇది. సోలార్ విద్యుత్ వల్ల నెలనెలా వచ్చే కరెంటు బిల్లుల భారం పూర్తిగా తగ్గిపోతుంది. వాడగా మిగిలిన విద్యుత్‌ను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది కాబట్టి, ప్రతి కుటుంబానికీ అదనపు ఆదాయం వస్తుందని వివరించారు. కేంద్రం ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని, గోనెపూడిలో మొదటి విడత పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ ప్రాజెక్టును విద్యుత్ శాఖ పల్నాడు జిల్లా పర్యవేక్షణలో, గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు చెందిన కోసోల్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సాంకేతిక సహకారంతో పూర్తి చేశారు. గోనెపూడిలో సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుకు 40 ఇళ్లకు సగటున రూ.1.40 లక్షల చొప్పున మొత్తం రూ.56 లక్షలు ఖర్చయ్యాయి. ఇదంతా కేంద్ర పథకం కింద సబ్సిడీతో చేపట్టారు. దీంతో పాటు గ్రామంలో త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరాను మెరుగుపరిచేందుకు 300 స్తంభాలు, 100 కేవీ సామర్థ్యం గల మూడు ట్రాన్స్‌ఫార్మర్లు, 63 కేవీ సామర్థ్యం గల రెండు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. వీటికి అయిన ఖర్చు రూ.90 లక్షలు. మొత్తంగా గోనెపూడి గ్రామంలో సోలార్, విద్యుత్ మౌలిక వసతులకు రూ.1.46 కోట్లు వెచ్చించారు. నరసరావుపేట అసెంబ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా ఇలాంటి పనులకు అంటే కొత్త స్తంభాలు, త్రీ ఫేజ్ కనెక్షన్లు, సోలార్ ఏర్పాటుకు సుమారు రూ.140 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా ప్రతి లబ్ధిదారు కుటుంబానికి నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందుతుంది. అంతకు మించి ఉత్పత్తి అయిన విద్యుత్‌ను నెట్ మీటరింగ్ ద్వారా గ్రిడ్‌కు పంపి, దానికి తగిన మొత్తాన్ని లబ్ధిదారులు పొందవచ్చు. దీనివల్ల కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గడంతో పాటు పర్యావరణ హితమైన గ్రీన్ ఎనర్జీ వినియోగం పెరుగుతుంది. సంప్రదాయ హైడల్, థర్మల్ ప్రాజెక్టులపై ఒత్తిడి కూడా తగ్గుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రిడ్ అనుసంధానం పూర్తి కావడంతో అక్కడికక్కడే విద్యుత్ సరఫరా ప్రారంభమైంది. వెనుకబడిన ప్రాంతాల్లోని ఎస్సీ కాలనీలన్నింటికీ దశలవారీగా ఈ పథకాన్ని విస్తరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చొరవ, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో తమ గ్రామానికి సోలార్ వెలుగులు వచ్చాయని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. పేదల ఇళ్లలో కరెంటు బిల్లు కట్టే బాధ తప్పిందని, పిల్లల చదువులకు ఇక అంతరాయం ఉండదని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. గోనెపూడి గ్రామం ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ దిశగా వేసిన తొలి అడుగుతో నరసరావుపేట నియోజకవర్గంలో ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తోంది.

## లండన్‌లో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

**- గులాబీ జెండా - కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష**

**- బీఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురు ఎన్నారైలు**

**- ఎన్నారై బీఆర్ఎస్ నాయకులు అనిల్ కూర్మాచలం ు నవీన్ రెడ్డి**



బీఆర్ఎస్ పార్టీ 26వ వసంతంలో అడుగిడుతున్న సందర్భంగా లండన్ లో ఎన్నారై బీఆర్ఎస్ యూకే ఆధ్వర్యంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు.ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించి గులాబీ జెండా పండుగ నిర్వహించి, అమరవీరులకు, జయశంకర్ సర్ ని స్మరించుకొని నివాళులర్పించి, ఎన్నారైలంతా జై తెలంగాణ.. జై బీఆర్ఎస్.. జై కేసీఆర్.. జై జై కేసీఆర్ నినాదాలతో మార్మోగించారు. అనంతరం కేక్ కట్ చేసి బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ప్రారంభించారు.యూకే లోని వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న ఎందరో తెలంగాణ ఎన్నారైలు, ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వారందరికీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో భారీగా తెలంగాణ ఎన్నారైలు పార్టీలో చేరినట్టు సంయుక్త కార్యదర్శి నవీన్ మాదిరెడ్డి తెలిపారు.కేసీఆర్ – కేటీఆర్ గార్ల నాయకత్వంలో పనిచేయాలనే సంకల్పంతో పార్టీలో చేరుతున్నామని, అలాగే తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ గారి నాయకత్వమే శ్రీరామ రక్షా అని భావిస్తున్నట్టు ఎన్నారైలు తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ వేడుకల సందర్భంగా క్షేత్రస్థాయిలో, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతీ బీఆర్ఎస్ కార్యకర్తలకు నాయకులకు ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.మన ఇంటి పార్టీ మన తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి , పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో దేశంలోనే మన రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలబెట్టిన బీఆర్ఎస్ పార్టీని మనం కాపాడుకోవాలని, కెసిఆర్ నాయకత్వమే మనకు శ్రీరామ రక్షా అని ఎన్నారై బీఆర్ఎస్ యూకే కమ్యూనిటీ అఫైర్స్ చైర్ పర్సన్ రమేష్ ఎసెంపల్లి తెలిపారు.నాటి ఉద్యమం నుండి నేటి వరకు లండన్ నుండి ప్రత్యేక కార్యాచరణతో అనుక్షణం పార్టీ వెంట ఉన్నామని, అవకాశం కల్పించిన కేసీఆర్ గారికి, కేటీఆర్ గారికి ఇతర పార్టీ పెద్దలకు కార్యదర్శి సురేష్ గోపతి కృతజ్ఞతలు తెలిపారు.26 సంవత్సరాల గులాబీ పండగ వేళ అన్ని సందర్భాల్లో పార్టీ వెంట ఉన్న ప్రతీ కార్యకర్తలకు, అలాగే లండన్ లో మమ్మల్ని ప్రోత్సహించి నడిపించిన ఎన్నారై బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం గారికి, ప్రతీ ఎన్నారై బీఆర్ఎస్ బాధ్యులకు సంయుక్త కార్యదర్శి ప్రశాంత్ కటికనేని కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చే వరకు కేసీఆర్ గారిని ముఖ్యమంత్రిని చేసే వరకు అలుపెరగకుండా పోరాటం చేస్తామని కార్యదర్శి అబ్దుల్ జాఫర్ తెలిపారు.రాబోయే తరాలకు బీఆర్ఎస్ పార్టీ చరిత్రను, కేసీఆర్ గారి పోరాటాన్ని తెలియజేసేలా కృషి చేస్తామని, యువతరమంతా కేసీఆర్ – కేటీఆర్ గార్ల నాయకత్వాన్ని కోరుకుంటుందని, పార్టీ బలపర్చుడానికి ఎన్నారై బీఆర్ఎస్ యూకే యువజన విభాగం ప్రత్యేకంగా కృషి చేస్తుందని సంయుక్త కార్యదర్శి అబ్దుల్ ఖుదూస్ తెలిపారు. తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ గారి నాయకత్వమే శ్రీరామ రక్షా, తెలంగాణ ప్రజల కోసం పని చేసేది, అన్ని సందర్భాల్లో తెలంగాణ ప్రజల పక్షాన నిలిచింది కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని, బీఆర్ఎస్ పార్టీని కెసిఆర్ గారి నాయకత్వాన్ని నమ్మిన ప్రజలకు మేలే జరిగిందని కాబట్టి మనమంతా కేసీఆర్ గారి వెంటే ఉండాలని, ఎన్నారైలంతా కేసీఆర్ వెంటే ఉన్నారని ఎన్నారై బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు అనిల్ కూర్మాచలం తెలిపారు.

## ప్రజా బాహుళ్య సమస్యలు పట్టించుకోని

# ప్రభుత్వాలు పతనం ఖాయం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్.**




**బద్వేలు** బద్వేల్ కామ్రేడ్ సుందరయ్య భవనం నందు, మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ సమావేశం పట్టణ కమిటీ సభ్యులు పి.చాంద్ బాషా అధ్యక్షతన జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... ప్రజా బహుళ్య సమస్యలు పట్టించుకోని ప్రభుత్వాలు పతనం ఖాయమని చరిత్ర నిరూపించిందని హెచ్చరించారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు “మే డే” స్ఫూర్తితో పోరాడాలని, రోజుకు 12 గంటల పని దినాలు పేరిట ఆధునిక బానిసత్వ తీసుకురావడానికి పెట్టుబడిదారులు , బిజెపి కూడాకలుపుకొని ప్రయత్నిస్తున్నారని దీనిని ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. దేశంలోని 10 మంది కార్పొరేట్ల చేతుల్లో 21 శాతం దేశ సంపద కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం చేస్తున్నదని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, ధరలను పెంచేందుకు కేంద్రమే కృత్రిమ కొరత సృష్టించి సిద్ధం చేసిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ 70 లక్షల ఉద్యోగాలను 20 లక్షలకు బిజెపి ప్రభుత్వం కుదించి పర్మినెంట్ ఉద్యోగాలు అర్హులైన యువతి, యువకులతో భర్తీ చేయకుండా నిషేధం విధించింది అన్నారు. ఇరాన్ పై అమెరికా యుద్ధం ఆయిల్ పై ఆధిపత్యం కోసమేనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న నూతన భూ పరిరక్షణ చట్టంలో దేవాదాయ ఇనాం భూములు దేవుని సేవ చేసే సేవా కులాలకే రిజిస్టర్ అయ్యేటట్లుగా ఉండాలని కోరారు. మాదకద్రవ్వాలా వ్యతిరేక ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. దళిత క్రైస్తవులకు రిజర్వేషన్ వర్తించదు అన్న తీర్పు తొందరపాటుగా ఉందని, గోపాల్ సింగ్ , రంగనాథ్ మిశ్రా, రాజేంద్ర సచార్ కమిషన్ల రిపోర్టులను పరిగణలోకి తీసుకోకుండా తీర్పు ఇచ్చారని అన్నారు. 2023 లోనే మహిళలకు 33% చట్టసభల్లో రిజర్వేషన్ బిల్లు దిగువ, ఎగువ సభల్లో పాస్ అయిందని, రాష్ట్రపతి ఆమోదం పొందిందని గుర్తు చేశారు. 2029 జరగబోవు 19వ దేశ సార్వత్రిక ఎన్నికల్లో 33% మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో రాష్ట్రాలలో జనాన్ని నట్టేట ముంచే పాలక ప్రభుత్వాల పార్టీలు అధికారంలోకి వస్తున్నాయని, ప్రజలకు జవాబుదారీతనం లేని ప్రభుత్వాలను నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి.అన్వేష్, బద్వేలు పట్టణ కార్యదర్శి కే.శ్రీను, పట్టణ కమిటీ సభ్యులు ఎం చిన్ని, బద్వేల్ రూరల్ కార్యదర్శి డి.వెంకటేష్, బి.కోడూరు కార్యదర్శి ఆర్.ఒబయ్య, అట్లూరు కార్యదర్శి ఈ.వెంకటరమణ, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు మోక్షమ్మ, ఎస్.షరీఫ్, సుబ్బరాయుడు, ఎం.వి కుమార్, విజయ్, ఎన్వీఆర్డి వెంకటపతి, వృత్తిదారుల సంఘం సుబ్బరాయుడు, ఐద్వా బాలమ్మ, బీబీ, మూరా ప్రసాదు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
బుధవారం, ఏప్రిల్ 29, 2026

# ఇదిస్పెషల్ ఇంట్రెస్ట్ ఆన్ టీఆర్ఎస్

**హైదరాబాద్** సిట్ అధికారులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చాను. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ వల్ల ఒరిగేదేమీ లేదని యుగతులసి ఫౌండేషన్ చైర్మన్ శివకుమార్ వ్యాఖ్యానించారు. మంగళవారం నాడు అయన సిట్ విచారణకు హాజరయ్యారు. శివకుమార్ మాట్లాడుతూ మునుగోడు ఎన్నికల సమయంలో నా ఫోన్ టాప్ అయిందని అధికారులు చెప్పారు. మునుగోడు ఎన్నికల్లో నేను పోటీ చేశాను.. నాకు కేంద్ర ఎన్నికల సంఘం రోలర్ గుర్తు కేటాయించారు. గుర్తు ఎవరికి ప్రయోజనం చేకూర్చలా ఉంది అని తెలుసుకోవడానికి నా ఫోన్ ట్యాప్ చేశారు. ఆ సమయంలోనే అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు ఆయన టీం నా ఫోన్ టాప్ చేశారు. సిట్ అధికారులు విచారణలో కొన్ని ఆధారాలు చూపించారు... సిట్ వద్ద కూడా పూర్తి డేటా లేదు. కేవలం 15 రోజులకు సంబంధించిన డేటా మాత్రమే సిట్ అధికారుల వద్ద ఉంది. మునుగోడు ఎన్నికల సమయంలో అధికారులు అత్యుత్సాహంతో నా ఫోన్ టాప్ చేశారు..సిట్ వద్ద ఉన్న డేటా వల్ల ఒరిగే ప్రయోజనం శూన్యం. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం కాదు.. ఇదిస్పెషల్ ఇంట్రెస్ట్ ఆన్ టీఆర్ఎస్ లాగా ఉంది. ఆనాడు తప్పు చేసింది పోలీసులే.. ఇప్పుడు విచారణ చేస్తుంది కూడా పోలీసులే అని అన్నారు.

## పెట్రోల్ బంకులను రెండవ రోజు ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు

ప్రకాశం జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలపై ప్రజల్లో నెలకొన్న సందేహాలను తొలగించేందుకు జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, అద్దంకి పట్టణంలోని విఎస్ఆర్ పెట్రోల్ బంకులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలలో భాగంగా బంక్లలో ఉన్న ఇంధన నిల్వలు, సరఫరా పరిస్థితులు, విక్రయ విధానాలపై అక్కడ ఉన్న సిబ్బందితో మాట్లాడి, పెట్రోల్, డీజిల్ సరఫరా సక్రమంగా కొనసాగించాలని సూచించారు. ఎటువంటి అంతరాయం లేకుండా వినియోగదారులకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అలాగే బంకు నిర్వాహకులు ఇంధనాన్ని కేవలం వాహనాలకు మాత్రమే నింపాలని, క్యాన్లలో నింపరాదని ఆదేశించారు. క్యాన్లలో నింపడం వలన బ్లాక్ మార్కెట్కు తరలించే అవకాశం ఉందని, అందువల్ల ఈ విధానాన్ని కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఇంధన నిల్వలు, పంపిణీ విధానాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ, జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. ఇంధన సరఫరాలో ఎటువంటి అంతరాయం లేదని స్పష్టం చేశారు. ఇంధన పంపిణీలో అక్రమాలు జరగకుండా మరియు శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రతి పెట్రోల్ బంకు వద్ద పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సోషల్ మీడియాలో పెట్రోల్, డీజిల్ కొరతపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. పుకార్లు ప్రజల్లో ఆందోళనలకు దారి తీసే అవకాశం ఉన్నందున వాటిని నమ్మకూడదని, షేర్ చేయవద్దని సూచించారు. అదనంగా, ప్రజలు డీజిల్ పెట్రోలు కొనుగోళ్లు చేయకుండా కేవలం అవసరమైన మేరకు మాత్రమే ఇంధనం కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అధికంగా ఇంధనం నిల్వ చేయడం లేదా తప్పుడు సమాచారం వ్యాప్తి చేయడం చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. జిల్లా ఎస్పీ వెంట దర్శి డిఎస్పి బాలమురళీకృష్ణ, ఎస్పి సిఐ శ్రీనివాసరావు, అద్దంకి సీఐ సుబ్బరాజు మరియు సిబ్బంది ఉన్నారు.

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చొరవతో
# అందుబాటులోకి పెట్రోల్, డీజిల్




**ఖమ్మం,** గడిచిన రెండు రోజులుగా సరఫరా లేక, బంకులు మూతపడటంతో ఏర్పడ్డ పెట్రోల్, డీజిల్ కొరత ఇప్పుడు సమసిపోయింది. బిఆర్ఎస్ ఎంపీ, పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు అయిన వద్దిరాజు రవిచంద్ర చొరవ ఫలితంగా జిల్లాలో 24 గంటల్లో పెట్రోల్ డీజిల్ అందుబాటులోకి వచ్చింది. ఆయిల్ సరఫరా కంపెనీలు బీపీసీఎల్, ఐఓసీఎల్, హెచ్ పీసీఎల్ ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడి ఆయిల్ ట్యాంకర్లను రిటైల్ అవుట్ లెట్ లకు తక్షణమే పంపి కొరతను నివారించాలని చేసిన సూచన మేరకు ఆయా కంపెనీలు స్పందించి సరఫరాను వేగవంతం చేశాయి. ఆ మేరకు ఖమ్మం జిల్లాకు సోమవారం150 ఆయిల్ ట్యాంకర్ల లోడు సరఫరా కాగా, మంగళవారం మరో 100 ట్యాంకర్ల లోడు సరఫరా కానుంది. దీంతో మంగళవారం రాత్రి నుంచి జిల్లాలోని అన్ని బంకుల్లో పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉండే అవకాశం ఉంది. ప్రజలెవరు ఆందోళన చెందవద్దని, అవసరానికి మించి పెట్రోల్, డీజిల్ నిల్వ చేయవద్దని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కోరారు.

## మంత్రి నాదెండ్ల మనోహర్‌ను
# పరామర్శించిన మంత్రులు



**హైదరాబాద్** హైదరాబాద్ లోని మంత్రి నాదెండ్ల మనోహర్ స్వగృహంలో ఆయన్ని మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, అచ్చెన్నాయుడు, అనగాని సత్య ప్రసాద్, సత్య కుమార్ యాదవ్ కలిసి, పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం నాదెండ్ల మనోహర్ ను ఓదార్చి, ధైర్యం చెప్పారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## కేసీఆర్ వ్యాఖ్యలను
# ఖండించిన ఎంపి కావ్య

**హైదరాబాద్** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యాఖ్యలపై ఎంపీ కడియం కావ్య ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించే ప్రసక్తే లేదని వెల్లడించారు. కాంగ్రెస్ ఎంపీలను కేసీఆర్ విమర్శించడంపై నిప్పులు చెరిగారు కావ్య. తేజస్వి వ్యాఖ్యలను పార్లమెంట్లో తామంతా ఖండించామని వెల్లడించారు. పదేళ్లు సీఎంగా చేసిన కేసీఆర్.. వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం సరికాదని అన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్స్‌ను రికవరీ చేసిన రైల్వే పోలీసులు

**సికింద్రాబాద్** ఫోన్ పోగొట్టుకున్న వెంటనే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా నమోదు చేయడం, సంబంధిత పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయడంతో పాటు బ్యాంక్ అకౌంట్ల లావాదేవీల నిలుపుదల చేయించుకోవాలని ప్రభుత్వ రైల్వే డీఎస్పీ ఎస్ ఎన్ జావెద్ ప్రజలకు తెలిపారు.సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి స్వాదీనం చేసుకున్న సుమారు 150సెల్ ఫోన్ లను ఈ రోజు సికింద్రాబాద్ జీఆర్పీ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఇన్ స్పెక్టర్ సాయి ఈశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో వాటి యజమానులకు డీఎస్పీ చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ రైళ్లలో ప్రయాణం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రయాణికులకు సూచించారు.

చిన్న అజాగ్రత్త వహించినా విలువైన వస్తువులు, సెల్ ఫోన్ లు పోగొట్టుకొని బాధపడాల్సి వస్తుందని అన్నారు. చిన్న పిల్లలతో కలసి ప్రయాణం చేసేటప్పుడు తక్కువ లగేజీ ఉండే విధంగా చూసుకోవాలని, విలువైన వస్తువులు వెంట తీసుకు పోకపోవడమే మంచిదని, సెల్ ఫోన్ లు ఛార్జింగ్ పెట్టినప్పుడు తగిన జాగ్రత్తలు వహించాలని, మరుగుదొడ్డికి వెళ్లేప్పుడు కుటుంబ సభ్యులకు లేదా సహచర ప్రయాణికులకు చెప్పి వెళ్లాలని వివరించారు. సెల్ ఫోన్ లను రికవరీ చేయడంలో సీఈఐఆర్ పోర్టల్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. 2023 ఏప్రిల్ లో అందుబాటులోకి వచ్చిన ఈ పోర్టల్ ద్వారా ఇప్పటి వరకు సుమారు 1600సెల్ ఫోన్ లు రికవరీ చేసినట్లు పేర్కొన్నారు.

## ఎక్కడికక్కడే ప్రజాసమస్యలకు
# సత్వర పరిష్కారం

- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు
- 47 మంది అర్జీలు సమర్పణ



**రెడ్డిగూడెం,**ప్రజల వద్దకు పాలనను చేర్చి, ఎక్కడికక్కడే సమస్యలను పరిష్కరించేలా ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. రెడ్డిగూడెంలోని మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజాదర్బారులో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పాల్గొన్నారు. నిర్విరామంగా వినతులను స్వీకరించారు. ప్రజల సమస్యలను ఓపికగా విని వారి సమస్యల పరిష్కారం కోసం ఆదేశించారు. 47 మంది అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. అధికారులు ఎక్కడా నిర్లక్ష్యంగా ఉండకూడదన్నారు. ప్రజా సమస్యలకు నాణ్యమైన పరిష్కారాన్ని చూపించాలన్నారు.

ఒకవేళ సమస్య పరిష్కారం కానీ పక్షంలో ఎందుకు పరిష్కారం కావడం లేదు దానికి సంబంధించిన విషయాలను కూడా ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రభుత్వ అధికార యంత్రాంగం ఎక్కడికక్కడ బాధ్యతతో పని చేయాలన్నారు. సమస్యల మూలాలను గుర్తించి శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజాదర్బారులో పోలీసు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్యుత్తు, రహదారుల అభివృద్ధి, వివిధ శాఖలకు సంభందించిన సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలపై ప్రజలు ఆర్జీలు సమర్పించారు.

## సంక్షేమ పథకాల ప్రచారంలో
# సమాచార శాఖను తీర్చిదిద్దాలి

**హైదరాబాద్,** : ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాలంటే సమాచార పౌర సంబంధాల శాఖ తన ప్రచార శైలిని మరింత ఆధునీకరించుకోవాలని తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నారగౌని పురుషోత్తం అన్నారు. ఐఅండ్ పీఆర్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ముకుంద రెడ్డిని మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో టీఎస్జేయూ ప్రతినిధి బృందం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ సందర్భంగా నారగౌని పురుషోత్తం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వినూత్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సమాచార శాఖది కీలక పాత్ర అని నొక్కి చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను జోడించి, ప్రచార విభాగాలను బలోపేతం చేయడం ద్వారా పథకాల లబ్ధిని ప్రజలకు మరింత చేరువ చేయవచ్చని ఆయన ఆకాంక్షించారు. అనుభవజ్ఞులైన ముకుంద రెడ్డి నేతృత్వంలో శాఖ కొత్త పుంతలు తొక్కుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అదేవిధంగా జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారంపై కూడా కమిషనర్ సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్జేయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ముత్యం ముఖేష్ గౌడ్ తదితరులు పాల్గొని కమిషనర్‌ను ఘనంగా సన్మానించారు.

## హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పుంజుకుంటోంది

- క్రెడాయ్ అధ్యక్షుడు జైదీప్ రెడ్డి

**హైదరాబాద్** నగరంలో రియల్ ఎస్టేట్ పుంజుకుంటోందని తెలంగాణ క్రెడాయ్ అధ్యక్షుడు జైదీప్ రెడ్డి అన్నారు. మంగళవారం జూబ్లీహిల్స్ లోని ఎంపీ ఎమ్మెల్యే కాలనీ కల్చరల్ సెంటర్ లో సైబరాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ రెండవ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిల్డర్లు వినియోగదారులకు సమయానికి అనుగుణంగా నివాసాలను అందించాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టబోయే పలు ప్రాజెక్టుల చుట్టూ రియల్ ఎస్టేట్ ఇంకా పెరుగుతుందని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సైబరాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షుడిగా ఉప్పలపాటి ఉదయ్ శేఖర్, ప్రధాన కార్యదర్శిగా అరవింద్ ఘోష్, ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడిగా విశ్వనాథరెడ్డి, కోశాధికారిగా ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా జి. వెంకటరమణ, సంయుక్త కార్యదర్శిగా లక్ష్మణ్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రవిశంకర్ నియమితులయ్యారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు ఉదయ్ శేఖర్ మాట్లాడుతూ బిల్డర్ల సమస్యలు పరిష్కరించడంతోపాటు నిర్మాణారంగ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సునీల్ కన్స్ట్రక్షన్స్ ప్రతినిధి సునీల్ చంద్రా రెడ్డి , ఆరా మస్తాన్, సీవి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోట సింగిల్ విండో చైర్మన్‌గా
# కల్లూరు దుగ్గి రెడ్డి



**పోరుమామిళ్ల ( కలసపాడు)** బద్వేల్ నియోజకవర్గం కలసపాడు మండలంలోని కొత్తకోట సింగిల్ విండో చైర్మన్ గా మహానందిపల్లె కు చెందిన యువ నాయకుడు కల్లూరు దుగ్గిరెడ్డిని ఇటీవల నియమించడం జరిగినది . ఈరోజు ఆయన బాధ్యతలు సంబంధిత అధికారి చే బాధితుల స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము నా మీద ఉంచిన బాధ్యతలను సక్రమంగా పట్టుదలతో నెరవేస్తున్నానని చెప్పారు ఈ సింగిల్ విండో పరిధిలోని రైతులకు పంట రుణాలు దీర్ఘకాలిక రుణాలు వచ్చేలా కృషి చేసి వారందరూ అభివృద్ధికి పాటుపడతాను. చిన్న వయసులోనే మండల స్థాయి పదవి వచ్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ ఇంకా ఎన్నో ఉన్నత పదవులు పొందాలని ఆయన శ్రేయోభిలాషులు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో కల్లూరు దుగ్గిరెడ్డి మండల టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## సైదాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం: హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్** మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామాల వారిగా పెండింగ్ పనులు,అభివృద్ధి కార్యక్రమాలు తీసుకోవాల్సిన కార్యాచరణ పై సమీక్ష ప్రత్యేక కమిటీల ఏర్పాటు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షుడు దొంత సుధాకర్,మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్, మాజీ సింగిల్ విండో చైర్మన్ తిరుపతి రెడ్డి,ఇతర ముఖ్య నేతలు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు పెండింగ్ పనులు త్వరగా పూర్తి కావాలి. బూత్ లెవెల్ ఏజెంట్ లు నియమించి సర్ లో ఓట్ల తొలగింపు విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ప్రభుత్వ స్కూల్ అడ్మిషన్ ల సంఖ్య పెంచాలి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి. గ్రామాల్లో వచ్చే వర్షాకాలంలో ప్లాంటేషన్ చేయాలి ప్రత్యేక కమిటీ. ధాన్యం కొనుగోలు లో సమస్యలు రాకుండా ఐదు మంది రైతులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలిగ్రామాల్లో ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలీ హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేయాలి. ఒక్కో మండలానికి ఒక్కో మెడికల్ కాలేజీ దత్తత తీసుకున్నాయి ప్రతి గ్రామంలో మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేస్తున్నారు. మండలంలో రోడ్లు,బ్రిడ్జి కు సంక్షన్ అయి పనులు ప్రారంభం కానివి ప్రారంభం అయ్యేలా చూడాలిమండల కార్యవర్గం పునర్వ్యవస్థీకరణ చేస్తాం గ్రామాల్లో పార్టీ క్యాడర్ బలోపేతం చేయాలి. నన్ను గెలిపిస్తే హుస్నాబాద్ నియోజకవర్గం అంటే గౌరవం పెంచుత అని చెప్పా గౌరవాన్ని పెంచేలా చేస్తున్న. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి.

## తెలంగాణ మోడల్ స్కూల్లో మాదకద్రవ్యాల వినియోగం పై అవగాహన కల్పించిన కలెక్టర్ కె. హైమావతి



**మిరుదొడ్డి** మండలకేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం 99 రోజుల కార్యాచరణ ప్రక్రియ ఈ వారం మిషన్ వాత్సల్య పథకం లో భాగంగా మాదకద్రవ్యాల వినియోగం అరికట్టడం, సైబర్ నేరాలు, కిశోర బాలికల గర్భధారణ సమస్యలపైన నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి శారద, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, సిడిపిఓ రాము, ఏంఈఓ, తహసీల్దార్, ఏంపిడిఓ, మెడల్ స్కూల్ ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు, స్నేహ సంఘాలు ప్రతినిధులు, స్థానిక కిశోర బాలికల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియ లో ఈ వారం పిల్లల భద్రత, నో డ్రగ్స్ ప్రచారం పైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కిశోర వయసు అనేది మంచి చెడు తెలియని వయస్సు మీది. ఎవరు చెప్పింది నమ్మాలి, ఎలా సమాజం లో మెలగాలి, భద్రత సమస్య వస్తే ఎలా ఎదుర్కోవాలి అనే ప్రతి అంశం గూర్చి ఈ కార్యక్రమం ద్వారా క్లుప్తంగా అధికారులు వివరిస్తారు. ఈ వయసులో చదువుకోవడం అనేదే మీ యొక్క విధిగా భావించాలని, మీ జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలంటే చదువు అనేది ఒక కాన్ఫిడెంట్ ఇస్తుందనీ తెలిపారు. మహిళ సమాజం అనేది చాలా పరిమితంగా ఉంటుందని కుటుంబానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని బయట స్నేహాలు ఎక్కువగా ఉండకూడదని తెలిపారు. ప్రవేట్ విద్యాసంస్థలు లో వెళ్ళి చదువు, ఆరోగ్యం లో ఇబ్బందులు పడిన వారు చాలా మంది ఉన్నారు. అందుకే ప్రభుత్వం అనేక విద్యా సంస్థల ద్వారా మంచి విద్యను అందిస్తుంది. ముందుగా చదువులో ఎక్కడ ఏ సబ్జెక్ట్ లో మనం విక్ ఉన్నామో ఉన్నామో మీకుమీరు తెలుసుకోవాలి. ముందు విక్ ఉన్న సబ్జెక్ట్ కి ఎక్కువ సమయం కేటాయించి చదివితే సబ్జెక్ట్ పైన గ్రిప్ వస్తుందని తెలిపారు. కెరీర్ గైడెన్స్ ప్రతి ఒక్కరికీ అవసరం. చదువు మాత్రమే కాకుండా ఏ రంగంలో ఎంచుకున్న దాంట్లో ఉన్నతంగా ఎదగాలని, చేసే పని అంత నిబద్ధతో చెయ్యాలని ఎక్కడ కూడా నిరాశ పడకుండా వృద్ధిలోకి రావాలని సూచించారు. దేవుడు ఇచ్చిన ఈ జీవితంలో 10 మందికి ఆదర్శంగా నిలిచేలా మన ఎదుగుదల ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరు ఓడిపోవడం అనేది విజయానికి గట్టి పునాది వంటిదనీ ఒక దారి మూసుకుపోయింది అంటే 10 దారులు తెరుచుకుంటాయని సూచించారు. డిగ్రీ లో ఫెయిల్ అయిన వాళ్ళు కూడా గొప్ప గొప్ప వాళ్ళు అయినా వాళ్ళు చాలా మంది ఉన్నారు. డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం గురించి అందరూ తెలుసుకోవాలి. కష్టంలో పెరిగి, చదువుకొని శాస్త్రవేత్తగా ఎదిగే మిసైల్ కనిపెట్టి దేశ అత్యున్నత పదవి రాష్ట్రపతి పదవి నిర్వర్తించారు. చిన్న చిన్న సమస్యలకు క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోవద్దని ప్రేమలు, సోషల్ మీడియా జోలికి వెళ్లకుండా మీకు చదువు ఒక్కటే మీకున్న పని చదివే మిమ్మల్ని ఉన్నత స్థాయిలో తీసుకెళ్తుందని సమయాన్ని వృధా చేయవద్దని మీ కుటుంబం సభ్యులను ఉపాధ్యాయులను గౌరవించాలనీ తెలిపారు. ఆరోగ్యం, చదువు, భద్రత ఇలా అన్ని అంశాలపైన అధికారులు అవగాహన కల్పిస్తారని తెలిపారు. సమాజం లో గుడ్, బ్యాడ్ టచ్ లు డ్రగ్స్ బారిన, చెడు వ్యసనాల బారిన పడి ఎలా జీవితాలు నాశనం అవుతున్నాయని, ఇలాంటి అనర్థాలు ఎదురైతే సంప్రదించాల్సిన టోల్ ఫ్రీ నెంబర్ నోట్ చేసుకోవాలని తెలిపారు. ఎవరు ఎన్ని చెప్పిన మీ జీవితాన్ని నిర్మించుకుని చదవాల్సింది, ఎదగాల్సింది మీరే అంటూ ఎల్లపుడు పాజిటివ్ ఎనర్జీ రావాలంటే యోగ, ద్యానం లాంటివి మంచి ప్రవర్తన, అలవాట్లతో ఉన్నత శిఖరాలకు చేరాలని తెలిపారు.

## 'జన నాయగన్' రిలీజ్ డేట్‌పై

# కొత్త ట్విస్ట్..

### – ఆ తేదీన విజయ్ ఫైనల్ ఎంట్రీ?



ఇళయ దళపతి విజయ్ హీరోగా, పూజా హెగ్డే హీరోయిన్‌గా దర్శకుడు హెచ్ వినోద్ తెరకెక్కిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం జన నాయగన్. విజయ్ చివరి సినిమాగా భావిస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ సినిమా విడుదల విషయంలో ఇప్పటికీ స్పష్టత లేకపోవడం ఆసక్తికరంగా మారింది. సినిమా షూటింగ్, రిలీజ్ ప్లానింగ్ సమయంలో పలు అడ్డంకులు ఎదురైనట్టు సమాచారం. దీంతో అధికారిక రిలీజ్ డేట్ ప్రకటించడంలో ఆలస్యం జరుగుతోంది. అయితే తాజాగా తమిళ సినీ వర్గాల్లో కొత్త రిలీజ్ డేట్ హాట్ టాపిక్‌గా మారింది. మే 8న ఈ సినిమాను గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టు టాక్ వినిపిస్తోంది. ఎన్నికల ఫలితాల తర్వాతే సినిమాను విడుదల చేయాలని చిత్ర బృందం భావిస్తున్నట్టు తెలుస్తోంది. అందుకే మే 8 తేదీని టార్గెట్ చేసినట్టు ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఇదే సమయంలో మరో స్టార్ హీరో సూర్య నటిస్తున్న 'కరుప్పు' సినిమాను మే 15న విడుదల చేయనున్నారనే వార్తలు కూడా వినిపిస్తున్నాయి. దీంతో బాక్సాఫీస్ వద్ద రెండు పెద్ద సినిమాల మధ్య పోటీ ఉండే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక 'జన నాయగన్'కు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఈ సినిమా రూపొందుతోంది. విజయ్ కెరీర్‌లో కీలకమైన ఈ చిత్రానికి సంబంధించి రిలీజ్ డేట్‌పై నెలకొన్న సస్పెన్స్ అభిమానులను ఉత్కంఠకు గురిచేస్తోంది. మే 8 తేదీ నిజంగానే ఫైనల్ అవుతుందా? లేక మేకర్స్ మరో డేట్‌ను ప్రకటిస్తారా? అన్నది త్వరలోనే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ఏది ఏమైన ఒక స్టార్ హీరో సినిమా ఇంత డిలే కావడం అందరిని ఆశ్చర్యంలో పడేస్తుంది.



# హిందీ మాట్లాడడం కూడా రాదా..

### – సాయి పల్లవిపై విమర్శలు, అభిమానుల నుంచి కౌంటర్లు

సహజ నటిగా గుర్తింపు తెచ్చుకున్న సాయి పల్లవి తాజాగా సామాజిక మాధ్యమాల్లో విమర్శలకు గురవుతున్నారు. ఆమె నటించిన హిందీ చిత్రం 'ఏక్ దిన్' విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ముంబైలో 'ఏక్ దిన్ కీ మెహఫిల్' పేరిట సంగీత వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి పల్లవి అతిథులు, మీడియాను ఉద్దేశించి హిందీలో మాట్లాడేందుకు ప్రయత్నించారు. అయితే తనకు హిందీ భాషపై పూర్తిగా పట్టు లేదని ఆమె నిజాయితీగా చెప్పడం ఇప్పుడు వివాదానికి దారితీసింది. ఆమె తడబడుతూ మాట్లాడిన వీడియోలు నెట్టింట వైరల్ కావడంతో, ముఖ్యంగా ఉత్తర భారత ప్రేక్షకుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. ఈ నేపథ్యంలో దర్శకుడు నితీష్ తివారి తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణ'లో సాయి పల్లవి సీతాదేవి పాత్రలో నటిస్తున్న విషయం చర్చకు వచ్చింది. కనీసం హిందీ రాని నటిని సీత పాత్రకు ఎలా ఎంపిక చేశారని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఈ నిర్ణయం సరైనది కాదని, ఇది తప్పు ఎంపిక అంటూ సామాజిక మాధ్యమ వేదికలపై విమర్శలు గుప్పిస్తున్నారు.

అలాగే సినిమాలో సాయి పల్లవి స్వయంగా డబ్బింగ్ చెబుతారా లేదా వేరొకరితో చెప్పిస్తారా అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. అయితే ఈ విమర్శలకు సాయి పల్లవి అభిమానులు గట్టిగా ప్రతిస్పందిస్తున్నారు. గతంలో కత్రినా కైఫ్, జాక్వెలిన్ వంటి నటీమణులు కూడా హిందీ రాకపోయినా బాలీవుడ్‌లో సక్సెస్ అయ్యారని గుర్తుచేస్తున్నారు. నటన అనేది భాషకు మాత్రమే పరిమితం కాదని, భావోద్వేగాలను వ్యక్తపరచడమే అని వారు అంటున్నారు. గాయకులు అర్థం పూర్తిగా తెలియకపోయినా అనేక భాషల్లో పాటలు పాడినట్లే, నటీనటులు కూడా ఏ భాషలోనైనా అద్భుతంగా నటించగలరని వాదిస్తున్నారు. సినిమా ప్రమోషన్‌లలో మాట్లాడే భాషకు, తెరపై చూపించే నటనకు నేరుగా సంబంధం ఉండదని విశ్లేషకులు కూడా అభిప్రాయపడుతున్నారు. సినిమాలో సాయి పల్లవి తన పాత్రను సమర్థంగా పోషిస్తే చాలని, కేవలం భాష ఆధారంగా విమర్శించడం సరికాదని చెబుతున్నారు. ఇక సాయి పల్లవి నటించిన 'ఏక్ దిన్' చిత్రాన్ని అమీర్ ఖాన్ నిర్మించగా, జునైద్ ఖాన్‌తో కలిసి నటించారు. ఈ ప్రేమ కథా చిత్రం మే 1న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# లాయర్ పాత్రలో



కాజల్ అగర్వాల్ లాయర్ పాత్రలో నటిస్తున్న చిత్రం 'ది ఇండియా స్టోరీ'. చేతన్ డీకే దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సాగర్ బి షిండే నిర్మిస్తున్నారు. జూలై 24న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకురానుంది. పంటసాగులో పురుగు మందుల వినియోగం, పెస్టిసైడ్స్ కంపెనీల కుంభకోణాల నేపథ్యంలో రైతు సమస్యల్ని, సమకాలీన అంశాల్ని చర్చిస్తూ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో వ్యవస్థలోని అవినీతిపై పోరాడే న్యాయవాదిగా కాజల్ అగర్వాల్ కనిపించనుంది. రసాయనాల దుర్వినియోగం కేవలం పర్యావరణ సమస్య కాదని, అది మానవ సంక్షోభానికి దారితీస్తుందని, ఈ సినిమా ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించబోతున్నామని నిర్మాత సాగర్ బి షిండే తెలిపారు. నిజాయితీగా చేసిన ప్రయత్నమిదని, సందేశంతో పాటు వినోదాత్మక అంశాలుంటాయని దర్శకుడు చేతన్ డీకే చెప్పారు. ఈ చిత్రంలో కథానాయకుడిగా శ్రేయస్ తల్పడే నటిస్తున్నారు. జీ స్టూడియోస్ ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నది.

# పెద్ది ఐటెం సాంగ్ లీక్..



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది'పై రోజురోజుకు హైప్ పెరుగుతోంది. మొదట ఈ సినిమాను ఏప్రిల్ 30న విడుదల చేయాలని ప్లాన్ చేసినప్పటికీ, కొన్ని కారణాల వల్ల రిలీజ్ వాయిదా పడింది. ఇప్పుడు ఈ చిత్రాన్ని జూన్ 25న విడుదల చేయాలని నిర్ణయించినట్టు దర్శకుడు బుచ్చిబాబు ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో వెల్లడించారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ముఖ్యంగా ఒక మాస్ ఐటెమ్ సాంగ్ చిత్రీకరణ జరుగుతున్న సమయంలో, షూటింగ్ స్పాట్ నుంచి ఓ వీడియో లీక్ కావడం ఆసక్తికరంగా మారింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారి అభిమానుల్లో చర్చనీయాంశంగా మారింది. లీక్ అయిన వీడియోలో శృతి హాసన్, రామ్ చరణ్ కలిసి మాస్ స్టెప్పులతో అదరగొడుతున్నట్టు కనిపిస్తున్నారు. చరణ్ తన ఎనర్జీ, స్టైల్‌తో డ్యాన్స్ చేస్తుంటే, శృతి హాసన్ కూడా అతనికి తగ్గట్టే స్టెప్పులు వేస్తూ ఆకట్టుకుంటోంది. ఈ జంటను మళ్లీ తెరపై చూడబోతున్నారనే వార్త అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని పెంచింది. ఎవడు సినిమా తర్వాత రామ్ చరణ్, శృతి హాసన్ జంటగా కనిపించడం ఇదే మొదటిసారి కావడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. దర్శకుడు బుచ్చిబాబు ఈ సినిమాను ఉత్తరాంధ్ర ప్రాంతం నేపథ్యంగా పీరియడ్ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ మాస్ లుక్‌లో కనిపించనున్నాడు. కథాపరంగా కూడా ఈ సినిమా విభిన్నంగా ఉండనుందని సమాచారం. చరణ్ ఇందులో కేవలం క్రికెట్ ప్లేయర్‌గా మాత్రమే కాకుండా కుస్తీ ఫైటర్‌గా కూడా కనిపించనున్నాడని టాక్ వినిపిస్తోంది. ఈ అంశం సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. ఇక ఈ ఐటెమ్ సాంగ్‌కు సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ మాస్ బీట్ అందించినట్టు సమాచారం. లీక్ వీడియోలో వినిపిస్తున్న సంగీతం, డ్యాన్స్ మూమెంట్స్ ఇప్పటికే అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. 'పెద్ది' సినిమా షూటింగ్ నుంచి లీక్ అయిన ఈ వీడియో సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వైరల్ అవుతూ, చిత్రంపై అంచనాలను మరింత పెంచుతోంది. విడుదల తేదీ సమీపిస్తున్న కొద్దీ మరిన్ని అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# 'ఆల్ఫా' మూవీ రివ్యూ!



కన్నడలో రూపొందిన మరో యాక్షన్ థ్రిల్లర్ 'ఆల్ఫా'. ఈ సినిమాకి ఉపశీర్షిక 'మెన్ లవ్ వెంజన్స్'. హేమంత్ కుమార్ .. అయానా .. గోపీకా సురేశ్ ప్రధానమైన పాత్రలను పోషించిన ఈ సినిమాకి, విజయ్ నాగేంద్ర దర్శకత్వం వహించాడు. రివేంజ్ డ్రామాగా రూపొందిన ఈ సినిమా, ఫిబ్రవరి 20వ తేదీన థియేటర్లకు వచ్చింది. అమెజాన్ ప్రైమ్ లో, ఈ నెల 22వ తేదీ నుంచి కన్నడతో పాటు ఇతర భాషల్లోను అందుబాటులోకి వచ్చింది. శక్తిప్రసాద్ (అచ్యుత్ కుమార్) సిన్సియర్ పోలీస్ ఆఫీసర్. భార్య .. కూతురు ప్రియ .. కొడుకు అర్జున్ (హేమంత్ కుమార్) ఇదే అతని కుటుంబం. అర్జున్ ఐపీఎస్ ఆఫీసర్ కావాలనేది శక్తిప్రసాద్ కోరిక. కానీ ఏదైనా బిజినెస్ చేసుకుంటూ సొంతకాళ్లపై నిలబడాలనేది అర్జున్ ఆశయం. ఆ ప్రయత్నాల్లో ఉండగానే అతనికి ఆకాంక్ష (గోపీకా సురేశ్) పరిచయమవుతుంది. అది కాస్త ప్రేమగా మారుతుంది. ఇక శక్తి ప్రసాద్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న రాధ (అయానా) కూడా అర్జున్ ను ఆరాధిస్తూ ఉంటుంది. అదే సిటీలో మంగళ్ ( రమేశ్ ఇందిర) అతని కొడుకులైన కాళీ .. వాజీ అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతూ ఉంటారు. హైదరాబాద్ లోని బాబీకి డ్రగ్స్ ను చేర్చవలసిన బాధ్యతను వాళ్లకి అప్పగిస్తాడు సుల్తాన్. వాళ్లు ఆ డ్రగ్స్ తీసుకుని వెళుతుండగా, శక్తిప్రసాద్ పట్టుకుంటాడు. కాళీ బృందం పారిపోగా, 500 కోట్ల రూపాయాల విలువైన ఆ డ్రగ్స్ అతని అధీనంలోకి వెళతాయి. తన బిజినెస్ కి అడ్డంకిగా మారిన శక్తిప్రసాద్ ను అంతం చేయడం కోసం 'బాబీ' రంగంలోకి దిగుతాడు. అతనికి తోడుగా కాళీ టీమ్ నిలుస్తుంది. తన తండ్రి ప్రాణాలు ప్రమాదంలో ఉన్నాయని గ్రహించిన అర్జున్, ఆయనను కాపాడుకోవడం కోసం బరిలోకి దిగుతాడు. బాబీ ఎవరు? ఆయన బారి నుంచి అర్జున్ తన తండ్రిని కాపాడుకోగలుగుతాడా? రాధ – ఆకాంక్షలలో అర్జున్ చేయి అందుకునేదెవరు? అనేది మిగతా కథ. ఒక వైపున సిన్సియర్ పోలీస్ ఆఫీసర్ .. ఆ ప్రొఫెషన్ ను ఇష్టపడని అతని కొడుకు, మరో వైపున మాదకద్రవ్యాలను అక్రమంగా తరలించే బాబీ. ఆయన క్రింద పనిచేస్తూ .. పోలీసులకు దొరక్కుండా తప్పించుకునే కాళీ గ్యాంగ్. ఈ మూడు ట్రాకుల చుట్టూ దర్శకుడు ఈ కథను అల్లుకున్నాడు. ఈ మూడింటినీ కలుపుతూ వెళ్లిన తీరు ఆసక్తికరంగా అనిపిస్తుంది. ముఖ్యమైన పాత్రలుగా తెరపై చాలానే కనిపించినప్పటికీ, హీరో .. విలన్ .. కాళీ పాత్రలను డిజైన్ చేసిన తీరు బాగుంది. తన తండ్రి కోరుకున్నట్టుగా తాను పోలీస్ ఆఫీసర్ కాకపోయినప్పటికీ, ఒకవేళ తాను నిజాయితీ గల పోలీస్ ఆఫీసర్ అయ్యుంటే ఎలా ప్రవర్తించేవాడో అలాగే హీరో పాత్రను డిజైన్ చేసిన విధానం మెప్పిస్తుంది. జీవితంలో ఎప్పటికైనా డబ్బులు లెక్కపెట్టే మిషన్ కొనాలనే కసితో కనిపించే కాళీ పాత్ర భయపెడుతుంది. ఇక డ్రగ్స్ అక్రమ రవాణా ద్వారా కోట్లు సంపాదించాలనే దిశగా సాగే బాబీ ప్రయాణం ఇంట్రెస్టింగా అనిపిస్తుంది. బాబీ పాత్రకి సంబంధించిన సస్పెన్స్ .. ఆ సస్పెన్స్ ను రివీల్ చేసిన విధానం .. ఆ పాత్ర నేపథ్యంలో సాగే డ్రామా కుతూహలాన్ని రేకెత్తిస్తుంది. తన తండ్రిని కాపాడుకునే క్రమంలో హీరో తెలుసుకునే నిజాలు తాలూకు ట్విస్టులు, ఆడియన్స్ ను ఆశ్చర్యచకితలను చేస్తాయి. హీరో హేమంత్ కుమార్ మంచి హైట్ .. పర్సనాలిటీతో ఆకట్టుకున్నాడు. యాక్షన్ సన్నివేశాలలో మరింత రాణించాడు. ఇక విలన్ తో పాటు, కాళీ పాత్రను పోషించిన నటుడు .. అచ్యుత్ కుమార్ నటన ఆకట్టుకుంటుంది. రమేశ్ ఇందిర నటన గురించి ప్రత్యేకంగా చెప్పుకోవలసిన పని లేదు. కాకపోతే ఆయన పాత్రను అంత పవర్ఫుల్ గా డిజైన్ చేయలేదు. అలాగే ఆకాంక్ష పాత్ర విషయంలోను అంతగా శ్రద్ధ పెట్టినట్టుగా కనిపించలేదు. ఇద్దరు హీరోయిన్స్ ఉండటంతో ఆడియన్స్ లవ్ .. రొమాన్స్ పాళ్ల గురించి కాస్త ఎక్కువగానే ఆశలు పెట్టుకుంటారు. కానీ ఆ వైపు నుంచి అంత ఉత్సాహకరమైన సన్నివేశాలేం పడలేదు. ఈ జంటల మధ్య ఫీల్ వర్కౌట్ చేసే పాటలు కూడా ఏమీ లేవు. కాకపోతే ఆ వెలితి తెలియకుండా యాక్షన్ .. ఎమోషన్స్ తో ఈ కథ ముందుకు వెళుతుంది. ట్విస్టులతో కూడిన డ్రామాతో అలా కూర్చోబెట్టేస్తుంది. కథాకథనాలు .. టేకింగ్ పరంగా ఈ సినిమా మంచి మార్కులనే తెచ్చుకుంటుంది. కార్తీక్ ఫొటోగ్రఫీ .. అనూప్ సీలిన్ నేపథ్య సంగీతం ఫరవాలేదు. దీపు ఎస్ కుమార్ ఎడిటింగ్ కూడా బాగానే ఉంది. అనవసరమైన సన్నివేశాలేమీ కనిపించవు. రక్తపాతంతోను .. ట్విస్టులతోను కూడిన యాక్షన్ సినిమాలను ఇష్టపడేవారికి ఈ సినిమా నచ్చే అవకాశాలు ఉన్నాయనే చెప్పాలి.






Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com